Morning Edition

మద్రాసు, సెలెక్టులో
8-7-1949 నుండి
గృహ ప్రవేశం (తెలుగు)
పి. భానుమతి, మొదలగువారు
నటించినది.
మామూలుగా ప్రతి దినం 2 ఆటలు.

ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 36 No. 105 FRIDAY 15th JULY 1949 వెల ఒక అణా { Founder: K.NageswaraRao

కమ్యూనిస్టు గూండాచర్యలను ధైర్యంతో కలిసికట్టుగా ఎదుర్కోండి

కమ్యూనిస్టువిధానమిలాగేఉంటేమిలిటరీపరిపాలన అనివార్య మౌతుంది

పశ్చిమబెంగాలు కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ హెచ్చరిక

కలకత్తా, జులై 14: భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఈవేళ ప్రొద్దున ప్రభుత్వ భవనంలో వందమంది ప్రముఖ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఉపన్యసించుచూ, కాంగ్రెసు సేవకులందరూ అంతరంగికవిభేదాలను విస్మరించి, రాష్ట్రమును దేశమును ఎదుర్కొనుచున్న వివిధ క్లిష్టసమస్యలను పరిష్కరించుటకై కలిసి కట్టుగా కృషి చేయవలెనని ఉద్బోధించెను రాష్ట్ర వ్యవహారములు చాలా అధ్వాన్నమైనస్థితిలో ఉన్నవనీ, కాంగ్రెసు ఈ రాష్ట్రంలో భూపాస్త్రివలె మేపి ముసుగు వేసుకుని పడ్డాలో దాక్కున్నట్లుగాకన్పించు చున్నదనీ నెహ్రూ విమర్శించెను.

"కాంగ్రెసు కార్యకర్తలు బహిరంగ సమావేశాలు జరుపడానికికూడా భయపడుతున్నారు. చెదురుమదురుగా జరిగే చిన్నచిన్న హింసాచర్యలనుకూడా ఎదుర్కొనే స్థయిర్యం వారికి లేకపోతున్నది. కాంగ్రెసు సేవకులు చేయడానికి చేతినిండా నిర్మాణాత్మకమైన కార్యక్రమం కావలసినంత ఉన్నది. కాని వారు అవసరమైని అసలు పనిఅంతా తప్పించుకొని, అధికార వ్యామోహిత రాజకీయములతోనూ స్పర్థలతోను కాలం వెళ్ళదీస్తున్నారు.

బెంగాలులోని కాంగ్రెసు కార్యకర్తలను ఇంకాకొంచెం ధైర్యస్థయిర్యాలు అలవరచుకొనడం అవసరం. ఇక పైనా కాంధిమహాత్ముడు శోధించిన నీతి సూత్రములను పాటించడానికి దృఢ నిశ్చయులు కావాలి.

గాంధీజీ సాహస స్థయిర్యాలతో ప్రవర్తించమని కాంగ్రెసు సేవకులకు బోధించెను. కాని ఈనాడు కలకత్తాలో ఏమి జరుగుతున్నదో చూడండి ఇద్దరు ముగ్గురు మనుష్యులు కలిసి హరాత్తుగా పోతూ పోతూ ఉన్న ట్రాంకారును అడ్డంగా తిలబడి దోచుకుంటే సరికి, లోపలఉన్న ప్రయాణీకులు అందరు పైప్రాణాలుపైన పోయి, పిక్కబలం కొద్దీ వైటికి ఒక్క గంతుపెట్టి ఎవరికి అందనదూరాన వారు పారిపోతున్నారు కళ్లముందర జరుగుతున్న ఘోరకృత్యాలను నిస్సహాయులై చూస్తూ ఊరుకుంటున్నారు. సాహస స్థయిర్యములు ఉగ్గుపాలతో అలవరుచుకున్న కాంగ్రెసుసేవకులు ఈనాడు ఇటువంటి హేయమైన పందతనాన్ని, గుండె పిరికితనాన్ని ప్రదర్శిస్తున్నారంటే నమ్మశక్యంకాకుండా ఉన్నది

భారతీయ కమ్యూనిస్టులు దేశంలో అరాచకాన్ని సంక్షోభమును లేవదీయాలని చూస్తున్నారు. ప్రజల యోగక్షేమములు వారికి గడ్డిపరకతో సమానం. ఉత్పత్తిని కుంటుపరిచి జాతియొక్క పెరుగుదలను ఆరికట్టడానికి కమ్యూనిస్టులు కాయకష్టులా ప్రయత్నిస్తున్నారు. పార్టీ ప్రయోజనములకోసం దేశక్షేమాన్ని బలిపెట్టకోరుచున్నారు.

దేశమును ఎదుర్కొనుచున్న సమస్యలను పరిష్కరించనివ్వకుండా వారుప్రభుత్వానికి అడుగడుగునా ప్రతిబంధకాలు కల్పిస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీ తన ఈ ప్రస్తుత విధానమును ఇకమీదటకూడా ఇలాగే సాగించినట్లయితే, మిలిటరీ పరిపాలన అనివార్యం అవుతుంది కమ్యూనిస్టులు దేశంలో సృష్టిస్తున్న సంక్షోభాలు నాజీజమ్సు ఫాసిజమ్సు దారితీసినా తీయగలవు" అని నెహ్రూ హెచ్చరికచేసెను.

కమ్యూనిస్టు తత్వంపట్ల నాకెట్టి దురభిప్రాయమున్నూ లేదు కమ్యూనిస్టు ధర్మం యొక్క సాధ్యాసాధ్యతల్తో నేను ఎప్పుడూ ఏకీభవిస్తూనే వున్నాను కాని కమ్యూనిజాన్ని పాటించడానికి మార్గాలు దౌర్జన్యము ప్రక్రమప్రవర్తనములున్నూ కాజా

(8-వ పేజీ చూడుడు)

తుంగభద్ర ప్రాజెక్టు

1953 నాటికి నిర్మాణం పూర్తి అవుతుంది

సికింద్రాబాద్, జులై 14: తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణ కార్యకలాపము బహు చురుకుగా సాగుచున్నదని, ప్రాజెక్టు నిర్మాణం 1953 కల్లా పూర్తి కాగలదని, నేడు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

1952 వేసవిలోపే సాగుకు నీరు సప్లై చేయబడును. నిర్మాణంలో జరిగిన ఆలస్యానికి కారణాలను తెలుపుతూ, సిబ్బంది సామగ్రిని, పునర్నిర్మించి మామూలు పరిమాణంలోకి తెచ్చుటకు, మూడు నాలుగు నెలలు పట్టేనని ప్రభుత్వోద్యోగి ఒకరికి దాదాపు 40 అడుగుల లోతుగల నదీగర్భంలో పని కష్టతరమైనదని, నదిలో నీళ్లు తగ్గగానే వచ్చే వేసవిలో నదీగర్భములో కాంక్రీట్ పని చేయబడునని యీయన అన్నాడు.

'దౌర్జన్యానికి భయపడి పారిపోతే అరాచకము అల్లకల్లోలము తప్పదు'

కలకత్తా పౌరులకు భారతప్రధాని ఉద్బోధ

అన్నిరాష్ట్రాలకంటె ముందు బెంగాల్‌లోనే ఎన్నికలు జరిపించెదననిపండిట్‌జీహామీ

కలకత్తా, జులై 14: "కమ్యూనిస్టు ఉపద్రవాన్ని ధైర్యంతో ఎదుర్కొనండి. అంతేగాని వక్రమార్గాననడిచే ఏకో కొందరు యువకులు, బాంబులు మొదలగు ఆయుధాలను ప్రయోగించిన వంత మాత్రాన భయపడి పారిపోవద్దు. దౌర్జన్యాన్ని కలకత్తా పౌరులు కలసి కట్టుగా ఎదుర్కోవాలి లేకపోతే, అరాచకము, అల్ల కల్లోలము, అష్టకష్టాలు తప్పవు.

కమ్యూనిస్టుపార్టీ యీ దేశానికి మహోపద్రవం వంటిది. ఈ పార్టీ తన హింసాప్రపూరిత చర్యలద్వారా ప్రజలను సవాలు చేస్తున్నది. ఈ సవాలును ఎదుర్కోవలసిన బాధ్యత ప్రజలది. ప్రభుత్వాన్ని సవాలుచేసేహక్కు ప్రజలకున్నమాట యదార్థమే. అయితే పౌరహక్కులకు భంగంకలుగుతున్న కొన్ని వర్గాలలో నినాదాలు బయలుదేరినవి. వారు కోరేదే పౌరహక్కులుకాదు. ఈ నినాదాలు వట్టి శుష్కనినాదాలు. ఈ నినాదాలను అరికట్టకపోతే, భారతద్వేషానికి హిట్లర్ కాలంలో జర్మనీకి పట్టినగతే పట్టుతుంది" అని భారతప్రధాని పండిట్ నెహ్రూ యీ సాయంకాలం పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ఉపన్యసిస్తూ కలకత్తా పౌరులను ఉద్బోధించారు.

పరిస్థితులను యిప్పటికిప్పుడే చక్కబరచుటకు తాను రాలేదనీ, పరిస్థితి సమగ్రంగా పరిశీలించి అవగాహన చేసుకొనుటకే ప్రస్తుతం కలకత్తాకు వచ్చానని, పరిస్థితిని యావత్తు కేంద్రప్రభుత్వంలో తన సహోదర మంత్రులతోనూ, కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులతోనూ చర్చించిన పిమ్మట చర్య గైకొనెదనని నెహ్రూ చెప్పారు బెంగాల్ సరిహద్దుల పునర్విభజన విషయమై ఆందోళన జరుగుచున్నదని, అయితే యిప్పుడు సరిహద్దుల పునర్విభజనకు అదను కాదని నెహ్రూ హెచ్చరించారు

నేటిసాయంకాలం కలకత్తాలోని బ్రిగేడు పెరేడు మైదానంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో దాదాపు రెండు గంటల సేపు ఉపన్యసించుచూ భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ ముఖ్యంగా రెండు అంశాలను గురించి మాట్లాడారు. ఒకటి, కమ్యూనిస్టు ప్రమాదం తొలగించడం, రెండు, నూతన భారత పునర్నిర్మాణ కార్యక్రమం. మీటింగులో కరపత్రాలు పంచడమూ, బాంబు వయ్యడమూ జరిగినా సభ జయప్రదంగానూ, ఉత్సాహవంతంగానూ సాగింది.

పండిట్ నెహ్రూ మైదానం ప్రవేశిస్తుండగా కొందరు దుర్మార్గులు పోలీసు దళంమీద బాంబు విసిరారు. దీనిఫలితంగా ఒక పోలీసు అధికారి మృతి చెందాడు నెహ్రూ ఉపన్యాసం పూర్తిచేసి వెళ్ళిపోదోతుండగా ఆయనకీ విషయం తెలి

8-వ పేజీ చూడుడు

నెహ్రూపైఅఘాయిత్యానికి ప్రయత్నమా?

కలకత్తా, జులై 14 నేడు కలకత్తాలో బ్రహ్మాండమైన బహిరంగ సభలో నెహ్రూ ఉపన్యసించిన పిమ్మట అచటి నుండి తిరిగి గవర్నమెంటు భవనమునకు పోవలసియుండిన త్రోవలోని గేటువద్ద ఒక యువకుడు అనుమానాస్పదముగా అటుయిటు తిరుగుచుండెను. ఆ గేటు వద్ద డిప్యూటీ పోలీసు కమీషనరు కాపలా యుండెను. ఒక ఆశ్వికభటుడు ఆ యువకుని నైఖరిచూచి అనుమానించెను అతనిని సవాలుచేసి అడ్డగించెను. వెంటనే ఆ యువకుడు తన వద్దనున్న రివాల్వరుతో ముమ్మారు కాల్చెను. కాని, ముమ్మారు గురితప్పిపోయెను. అతడు డిప్యూటీ పోలీసు కమీషనరువైపుకే గురిపెట్టి కాల్చెను వెంటనే అశ్విక భటుడు సాహసంతో క్రిందికిదిగి, ఆ యువకునిపై గురిపెట్టి పెక్కుమార్లు కాల్చెను చిట్టచివరకు ఆ యువకుని చుట్టుముట్టి రివాల్వరుతోసహా పట్టుకొనిరి ఈ కాల్పుల వల్ల ఎవ్వరున్నూ గాయపడలేరు.

కెరెన్ విద్రోహులముఠా అధ్యక్షునిమరణం

కమ్యూనిస్టులకు కెరెన్లకు జరిగిన పోరాటంలో యీసంఘటన జరిగిందని బర్మాపత్రికల ప్రకటన

రంగూను, జులై 14: బర్మాలో కెరెన్ తిరుగుబాటుదారుల అధ్యక్షుడైన సాబాయుగ్వి హతుడైనట్లు నేడు బర్మా పత్రికలు ప్రకటించినవి. కరెన్లకు, కమ్యూనిస్టులకు జరిగిన సంఘర్షణలో యీయన మరణించాడట.

ఈ సంఘర్షణలో అధ్యక్షుని అంగరక్షకులు 16 మందికూడా చంపబడినారట. కెరెన్ దుర్గమరక్షణ స్థావరమైన న్యాయుగ్ ఎలెబ్ వద్ద యీ సంఘర్షణ జరిగింది

ఈ వార్త అధికారరీత్యా ధృవపడలేదు తమ యీ సమాచారమునకు సంబంధించిన వార్త ఏమీ అందలేదని ప్రభుత్వోద్యోగి చెప్పాడు

కాంటన్‌కు చాంగ్ కైషేక్ రాక

కాంటన్, జులై 14: జనరలిస్మో చాంగ్ కైషేక్ తన సొంతవాల్లు ఇంజన్ల విమానంలో ఫాంగ్మోజా దీవి మంచినేడు ఇక్కడికివచ్చాడు దిగిన వెంటనే కాంటులో పార్లమెంటు సభకు (ఎక్జిక్యూటివ్ యూన్)కు వెళ్లాడు జాతీయ ప్రభుత్వ ప్రధాని ఎన్‌హ్యూషాన్ గాని తాత్కాలిక అధ్యక్షుడు సుంగ్ జెడ్ గాని విమానాశ్రయం వద్ద చాంగ్‌ను కలుసుకోలేదు.

చాంగ్ కైషేక్ వుద్దేశ్యం

జనరలిస్మో చాంగ్‌కైషేక్ కాంటన్‌కు తిరిగివచ్చిన సమయమున కొమింటాంగ్ ప్రభుత్వపక్ష ప్రధాన సంస్థలగు సెంట్రల్ పొలిటికల్ కౌన్సిలు, సెంట్రల్ ఎగ్జిక్యుటివ్ కమిటీ సమావేశము జరుగుచుండెను. జనరలిస్మో చాంగ్ ఆగమనము సభలో పాల్గొనుచుండినవారిని ఆశ్చర్య నిమగ్నులను గావించెను. ప్రధాని ఉపన్యసించుచుండగా చాంగ్‌లోనికి రాగా సభ ఆగిపోయెను. తరువాత జనరలిస్మో చాంగ్ ఆక్టింగ్ అధ్యక్షుడగు లీ గృహమునకు వెళ్లెను. చాంగ్ ఉద్దేశ్యములను గూర్చి యిచ్చిట నమ్మకముగా నేమియు తెలియలేదు. కాని కమ్యూనిస్టులను ప్రతిఘటించుటకు జాతీయప్రభుత్వము గావించుచున్న యుద్ధమును చాంగ్ స్వయముగా నడిపగోరుచున్నాడని తమకుతోచుచున్నట్లు కొన్నివర్గములవారు చెప్పిరి.

గాంధిమహాత్ముని స్మారక చిహ్నం

బిల్లుకు అమెరికన్ పార్లమెంటు ఆమోదం

వాషింగ్టను, జులై 14:- వాషింగ్టనులో గాంధిమహాత్ముని స్మారకచిహ్నా నిర్మాణమునకు అనుమతి యొసంగు బిల్లును నేడు అమెరికను ప్రజా ప్రతినిధి సభవారు ఆమోదించిరి

హైదరాబాదు ఆర్థిక సమస్యలు

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

హైదరాబాదు, జులై 14: హైదరాబాదు సంస్థాన ఆర్థిక వ్యవస్థను భారతయూనియను ఆర్థిక వ్యవస్థతో కలిపివేయు సమస్యపైనను, కష్టమ్సు పన్నులు హాలీ శీకాచలామణి యుండుటవల్ల ఉత్పన్నమైన సమస్యలపైనను వెంటనే నిర్ణయము జరుగు అవకాశము లేకపోయినను ఈ సమస్యలన్నియు ఇండియా ప్రభుత్వ ఉన్నతాధికారుల విచారణలో నున్నవని నాకు తెలియుచున్నది. ఇందు విషయమై హైదరాబాదు ప్రభుత్వమువారు కృష్ణమాచారి కమిటీకి సమగ్రమైన మెమొరాండమును పంపిరి. కృష్ణమాచారి కమిటీ పర్యటనలో హైదరాబాదు చేర్చబడినది. సంస్థాన ద్రవ్యవహారములను చూచు స్పెషల్ ఆఫీసరు చందేకరు యిప్పుడు హైదరాబాదులో నుండుట గమనింపదగిన విషయము. నేడు శ్రీ చందేకరుగారు హైదరాబాదు, భారత ప్రభుత్వముల విచారణలోనున్న వివిధ సమస్యలపై హైదరాబాదు ప్రభుత్వ ఆర్థిక శాఖాధికారులతో చర్చలు జరిపిరి. కష్టమ్సు అవరోధములు, హాలీసీకా చెలామణి పోవలెనను విషయము సిద్ధాంత రూపేణ అంగీకరింప బడినది కాని ఈ మార్పులు సంస్థాన ఆర్థిక వ్యవస్థను తారుమారు చేయకుండా ఎట్లుగావింప వలెను, ఎప్పుడు గావింపవలెను అను విషయములు యిప్పుడు ఆర్థికారుల విచారణలో నున్నవి.

ఢిల్లీ, జులై 13 టె శ్రీ పూర్వాల్ ప్రజల కష్టసుఖాలను తెలుపుకొనుటకు వి పి మీనన్‌వద్దకు నేడు ఒక రాయబార వర్గము బయలుదేరుచున్నది. ఈ రాయబారులు డా॥ పట్టాభిగారిని దర్శించెదరు.

10 లక్షల ప్రజా సమూహం చేరిన బహ్మాండమైనసభ

సభాస్థలిలో కమ్యూనిస్టురౌడీల బాంబు ప్రయోగం: కొద్ది గల్లంతు

కలకత్తా, జులై 14 నెహ్రూ విచ్చేసిన సందర్భములో విక్టోరియా మెమోరియలు హాలుకు ఎదురుగానున్న మైదానములోని బ్రిగేడ్ పెరేడు గ్రౌండువద్ద బ్రహ్మాండమైన బహిరంగసభ నేడు జరిగెను సుమారు 10 లక్షలమంది జనులు సమావేశమైరి. సభ సాయంకాలము 4-15 గం॥లకు సరిగ్గా ప్రారంభమయ్యెను. కొద్దిగా వర్షము కురియుచుండినప్పటికీ నెహ్రూగారు సరిగ్గా 4-15 గంటలకు సభకు విచ్చేసిరి. గవర్నమెంటు ఆఫీసులున్ను, పెద్దపెద్ద వ్యాపారసంస్థలును పాఠశాలలును నేడు త్వరగా మూసివేయబడెను. పశ్చిమ బెంగాలు గవర్నరైన కైలాసనాథ కట్జూగారితో కలిసి నెహ్రూ సభావేదికవద్దకు కారులో వచ్చెను. వేలకొలది జనులు నెహ్రూకు జయవాదములు పల్కిరి. నెహ్రూ చేతులు జోడించి జోహారులను స్వీకరించెను.

పెరేడు గ్రౌండులో పశ్చిమ భాగంలో సభ వేదిక 18 అడుగుల ఎత్తున నిర్మింపబడెను. ఆ యెత్తయిన వేదిక చుట్టును 100 అడుగుల వరకు వలయముగా కొంత ప్రదేశం ప్రత్యేకింపబడెను. ఆ వలయములో 2 వేలమంది ప్రత్యేక సన్మానితులు కూర్చుండిరి. బెంగాలు రాష్ట్రమంత్రులు, ప్రముఖ కాంగ్రెసు నాయకులు తదితరులు కూర్చుండియుండిరి. వేదికయొక్క కుడి

8-వ పేజీ చూడుడు

ఆరెంపాల గ్రామంపై కమ్యూనిస్టుల దాడి

ఖమ్మమెట్టు, జులై 14: సాయుధ కమ్యూనిస్టులు పుసులూరి సత్యం, జి. శ్రీనివాసరావు, జంగం భద్రయ్య, మండవ హనుమంతరావుల నాయకత్వమున ఖమ్మమెట్టు తాలూకాలో తాళ్ళంపాడు పోలీసుస్టేషనుకు మూడుమైళ్ల దూరమున నున్న ఆరంపాల గ్రామముపై దాడిచేసిరి. వారు తుపాకులు కాల్చి రయితు ప్రముఖుడగు బండి కోటయ్యను తీవ్రముగా గాయపరిచిరి. తన భర్తను రక్షించబోనబోగా వారు ఆమెను కొట్టి తీవ్రముగా గాయపరిచిరి ఇద్దరినీ ఖమ్మమెట్టు ఆసుపత్రిలో చేర్చిరి కోటయ్య స్థితి ఆదుర్దా కలిగించుచున్నది.

ఇండోచైనా బర్మా సరిహద్దు వద్ద తీవ్రపరిస్థితి

పారిస్, జులై 14 ఇండోచైనా బర్మా సరిహద్దున పరిస్థితి చాలాతీవ్రంగా నున్నదని, అందుచేత అక్కడ ఫ్రెంచి సేనలు కేంద్రీకరింపబడుచున్నవని ఫ్రెంచి వార్త సంస్థ ఏజెన్సీ ఫ్రాన్స్ నేడు ప్రకటించింది. ఈ సమాచారము సెయిగాన్‌లోని అధికారవర్గాలద్వారా తెలియవచ్చినట్లు యీపత్రిక తెలిపింది యుఆంగ్ ప్రోబాంగాకు పడమరగా 155 మైళ్ళదూరంలో ఉన్న ఎ యాంగ్ మిలిటరీస్థావరంతో ఫ్రెంచి సైన్యాలు సంబంధాన్ని యేర్పాటు చేసుకొన్నట.

'భారతదేశంలో కాశ్మీర్ సంస్థాన సమైక్యతానిర్ణయానికి తిరుగులేదు'

మృతవీరులస్మారకసభలో ప్రధాని షేక్ అబ్దుల్లా పునరుద్ఘాటన

శ్రీనగర్, జులై 1: ఇక్కడి సెంట్రల్ జైలు సమీపంగా మృతివీరుల సమాధుల ప్రాంగణంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ, కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా, భారతదేశంతో తమ సంస్థానం చేరిపోవడమే ఖాయమనీ, తాము లోగడ చేసిన ఈ నిర్ణయానికి ఇక ఏమాత్రం తిరుగు లేదనీ పునరుద్ఘాటన చేశాడు. భారతదేశంలో కలసిపోవడం కాశ్మీర్ వీరులు ఇదివరలో ఏ లక్ష్యానికై జాతీయోద్యమంలో తమ ప్రాణాలు అర్పించారో అట్టి లక్ష్య సాఫల్యమే ననితూడా అనెను. ఈ సమావేశం మృతవీరుల స్మారకదినోత్సవసందర్భాన జరిగినది

ప్రధాని షేక్ అబ్దుల్లా ఇలా కూడా ఉద్ఘాటించారు "తమ భవిష్యత్తుపై ఉత్తమోత్తమంగా రూపు రేఖలు దిద్దుకోడానికి ఏ విధానం అత్యంత శ్రేయోదాయకమో కాశ్మీర్ ప్రజలకు తెలుసు అందుచేత భారతదేశంలోనే కలసిపోవడమన్నది కాశ్మీర్ ప్రజలు బుద్ధిపూర్వకంగా, మనసారా వాంఛించి చేసిన నిర్ణయం. దానికి తిరుగు లేదు. ఇరుగుపొరుగు రాజ్యాలు హామీ ఇస్తేనేగాని కాశ్మీర్ ఎన్నటికీ స్వతంత్రంగా వుండజాలదు. ఇట్టి పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చిన కారణంచేత గౌరవదేశంలోనే చేరిపోవడానికే మనం నిర్ణయించాము మన స్వేచ్ఛాస్వాతంత్ర్యాల సంరక్షణకు, మన కాశ్మీర్ నిర్మాణానికి ఒక్క భారతదేశం మాత్రమే తగిన విధంగా పూచీ పడగల రాజ్యం"

మద్రాసు హైకోర్టుకు క్రొత్తజడ్జీలు

న్యూఢిల్లీ, జులై 14 గవర్నర్ జనరల్ యీ దినమునారిని మద్రాసు హైకోర్టులో జడ్జీలుగా నియమించెను

ప్రస్తుతం అడిషనల్ జడ్జీగా పని చేయుచున్న పంచాపకేశయ్యార్‌గారిని శాశ్వత రిటైర్ అయినందున యనస్థానే జడ్జీగా నియమింపబడెను

ప్రస్తుతం అడిషనల్ జడ్జీగా పని చేయుచున్న బాలకృష్ణ అయ్యార్‌గారు బెల్ స్థానే జడ్జీగా నియమింప బడెను. బెల్‌గారు రిటైర్ అయ్యేంతవరకూ పనిచేసి పుచ్చుకొని వెళ్ళిరి

యూహ్యాలి మరణించిన దున, ఆయన స్థానే చంద్రారెడ్డి జడ్జీగా నియమింపబడెను.

కృష్ణస్వామినాయుడు బన్నీర్ అహమ్మద్, అడిషనల్ జడ్జీలుగా నియమింపబడిరి.

గంటల పంచాంగం

విరోధి సం॥ ఆషాఢ బ॥ పంచమి 1949 సం॥ జూలై 15 శుక్రవారం
శు॥ పంచమి సా 5-23 పూర్వా రా 1-5
వర్జ్యం ఉ 7-16 కు.
బ॥ షష్ఠి జూలై 16 శనివారం
శు॥ షష్ఠి సా 7-45 ఉత్తరా రా 4-4
వర్జ్యం ప 11-56 ల 1-41 కు

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ ఆషాఢ బ॥ పంచమి
శుక్రవారం

పశ్చిమ బెంగాల్

పశ్చిమ బెంగాల్‌ను భారత దేశమునందలి ఇతర రాష్ట్రముల నుండి ప్రత్యేకించి, ఆ ప్రాంతపు సమస్యలను మాత్రము విడిగ పరిష్కరించుట వలన ఎక్కువ ప్రయోజనముండదు. ప్రస్తుతము అన్ని రాష్ట్రములు ఒకే విధమైన సమస్యలను ఎదుర్కొనుచున్నవి. పశ్చిమ బెంగాలులోవలె దేశమంతట అరాచకము ప్రబలకపోయినను, అట్టి అరాచకమునకు దారితీయు అశాంతి, అట్టి అశాంతికి మూలమైన అసంతృప్తి, అన్ని రాష్ట్రములందు హెచ్చుగనో, తక్కువగనో గలవు.

ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ కలకత్తా వెళ్లి, స్వయముగ పరిస్థితులను పరిశీలించిన మీదట పశ్చిమ బెంగాలు దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వమువట్ల ప్రజలలో వ్యాపించిన తీవ్ర అసంతృప్తియే కారణమని స్పష్టమైనది. ఈ సమస్యా పరిష్కారమునకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ ప్రతినిధులు, ఇతర ప్రజా సంఘముల ప్రతినిధులు చేసిన అనేక సూచనలను పరిశీలించిన, ఇందే వర్గమువారు అసలు విషయమును అవగాహనము చేసుకొనినట్లు కనుపింపదు. కొందరు రాష్ట్ర శాసన సభను రద్దుచేసి, ఎన్నికలు జరిపి, కొత్త ప్రభుత్వమును ఏర్పాటుచేయుట ఒక్కటే ఈ క్లిష్టసమస్యా పరిష్కారమునకు మార్గమని తెలిపిరి. మరి కొందరు రాష్ట్రకాంగ్రెసు సంఘమునకు ఎన్నికలు జరిపి క్రొత్త కాంగ్రెసు సంఘమును ఏర్పాటు చేయవలెనని కోరిరి. రాష్ట్రమునందేర్పడిన అనాధారణ పరిస్థితికి ముఖ్యకారణము లేవో ఈ పరిష్కారమార్గములే సూచించుచున్నవి రాష్ట్రకాంగ్రెసు నాయకుల అనైక్యతను ఈ భిన్నపరిష్కారమార్గములు వెల్లడించినంతగ మరొక సంఘటన వెల్లడించుటలేదు. ప్రభుత్వమును నిర్వహించుచున్న కాంగ్రెసు వర్గము రాష్ట్రకాంగ్రెసు సంఘమునకు క్రొత్తగ ఎన్నికలు జరుపవలెనని రాష్ట్రకాంగ్రెసును స్వాధీనము చేసికొనిన వర్గము రాష్ట్రశాసన సభకు ఎన్నికలు జరుపవలెనని కోరుట, రాష్ట్రకాంగ్రెసువాదుల స్వార్థము ఎంత తీవ్రరూపమును పొందెనో విస్పష్టము చేయుచున్నవి.

రాష్ట్రకాంగ్రెస్ సంఘమునకు ఎన్నికలు జరిపినను, రాష్ట్రశాసన సభలకు ఎన్నికలు జరిపినను, తత్ఫలితముగ కాంగ్రెస్‌వాదులలో ఐకమత్యము ఏర్పడదు. అట్టి ఎన్నికల ఫలితముగ రాష్ట్ర ప్రభుత్వము, రాష్ట్రకాంగ్రెసు సంఘము ఒకే వర్గ అధీనము కావచ్చును. కాని అందువలన ప్రభుత్వము యెడల ప్రజలలో ఏర్పడిన అసంతృప్తి తొలగక పోవచ్చును. పదచ్యుతిని పొందిన వర్గము పగసాధించుటకు గాని, లేక తిరిగి అధికార స్థానములను సంపాదించుటకు గాని ప్రయత్నములు చేయవచ్చును. తత్ఫలితముగ ప్రజలకు, పరిపాలనకు సంబంధించిన ముఖ్యసమస్యల పరిష్కారమునకు అవకాశము లేకుండ పోవును. అధికారమునందున్నవారు తమ యధికారమును నిలుపుకొనుటకు, అధికారము లేనివారు అధికారమును పొందుటకు తాపత్రయ పడుట వలన, ఇతర వ్యవహారముల విచారించుటకు ఏ వర్గమునకు వ్యవధి యుండదు. ఏ సమస్యను ఎదుర్కొనుటకు తగినశక్తి యుండదు. అందరు అధికారమునందున్నగాని, ఈ స్పర్థలు, అంతఃకలహములు అంతరింపవేమోనని పశ్చిమ బెంగాలు రాజకీయములు సూచించుచున్నవి. అది ఏ విధానము క్రిందను సాధ్యముగాదు.

యథార్థమునకు అధికార వర్గమును, అధికారము లేనివర్గమును కాంగ్రెసు బంధించుచు వచ్చినది. కాంగ్రెస్ వాదులు, కాంగ్రెస్ సంఘములందున్నను, ప్రభుత్వ స్థానములందున్నను, తాము కాంగ్రెస్ ప్రతినిధులమని, ప్రజా సేవకులమని భావించి, బాధ్యతల నిర్వహించుటలో, విధ్యుక్త ధర్మముల నిర్వర్తించుటలోపరస్పరము సహకరించుకొనుచు వ్యవహరించిన, పశ్చిమ బెంగాలు సమస్యలే గాక, ఇతర రాష్ట్రములందు, సంస్థానములందు ఉత్పన్నమైన సమస్యలన్నియు సులభముగ పరిష్కారము కాగలవు. ప్రతిరాష్ట్రమునందును కాంగ్రెసు సంఘములకు, కాంగ్రెసు మంత్రి వర్గములకు సన్నిహిత సంబంధములు లేకపోవుటేగాక, ఉభయుల మధ్య ద్వేషములు హెచ్చుచున్నవి. కాంగ్రెసు సంఘములు మంత్రివర్గములపై నిరంతరము, బహిరంగముగవిమర్శలుచేయుచు, నేరారోపణలుచేయుచు ఉన్నందున, అదే విధముగ మంత్రివర్గములు కాంగ్రెసు సంఘములను చూచుచున్నందున అవిధేయత ప్రబలి, ప్రజలలో కాంగ్రెస్‌పై కాంగ్రెస్ వాదులపై గౌరవము, విశ్వాసము క్రమముగ తగ్గిపోవుచు వచ్చెను. ఈ యథార్థమును గ్రహించియున్నందునే ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ శాసన సభాసభ్యులు ప్రజా విశ్వాసమును చూరగొనుటకు ప్రయత్నింపవలెనని హెచ్చరించియుండిరి.

రాష్ట్రశాసనసభలకు, పశ్చిమ బెంగాల్‌నందు గాని, ఇతర రాష్ట్రములందుగానిఎన్నికలు జరుపుటకు ఇది అదనుగాదు. ముందు దేశమునందన్ని ప్రాంతములందు సుస్థిర శాంతి ఏర్పడుటకు ప్రయత్నింపవలెను. తిండి, బట్ట సమస్యను పరిష్కరింపవలెను. అటుతరువాత సూత్న రాజ్యాంగమును అనుసరించి రాష్ట్ర, కేంద్ర శాసన సభలకు ఎన్నికలు జరుపవచ్చును. ప్రస్తుతపరిస్థితులలో ఎన్నికలు జరుపుటవలన, అశాంతి, అరాచకమింకను ప్రబలమై పరిస్థితి అదుపు తప్పిపోగలదు.

కాంగ్రెస్ కార్యవర్గము పశ్చిమ బెంగాల్ సమస్యను ప్రత్యేకము చర్చింపనున్నది. పరిష్కార మార్గముల నన్వేషింపనున్నది. ప్రధానమంత్రి పరిపాలనలో ఏదో మార్పు రానున్నట్లు సూచించును కార్యవర్గము కేంద్ర మంత్రి వర్గము బెంగాల్‌లో సె. 93 పరిపాలనను అమలుపరచుటనుగురించి విచారింపవచ్చును. అందుకు నిర్ణయము జరిగిన ఈ మాసాంతమున సమావేశమగుచున్న రాజ్యాంగ పరిషత్తు ఇందుకు అవసరమైన శాసనము చేయవచ్చును. కాని సె. 93 పరిపాలనమును అమలు జరుపుటవలన ప్రజలలో ప్రబలిన అసంతృప్తి అధికము కావచ్చును. కేంద్రప్రభుత్వముపై విమర్శ లధికము కావచ్చును. అంతకంటే కాంగ్రెస్‌నాయకు లందరినిఐక్యము చేసి, ఏకనాయకత్వమును ఏర్పరచిన, ఈ సమస్య శాశ్వతముగ సంతృప్తికరముగ పరిష్కారము కాగలదు. అదేమార్గమును ఇతర రాష్ట్రములందును, సంస్థానములందును అనుసరింపవచ్చును. నూత్న రాజ్యాంగమును అనుసరించి ఎన్నికలు జరుపుటకు పూర్వము కాంగ్రెస్‌ను ఈ విధముగ బలీయముచేయుట అత్యవసరము.

ఫ్రెంచిఇండియా భవిష్యత్తుపై పారిస్‌లో చర్చలు

పారిస్, జూలై 12 —దక్షిణ ఇండియాలోని ఫ్రెంచి అధినివేశాల తరపున పుదుచ్చేరి, యానాం, కారైకల్, మాహే తరపున—ముగ్గురు సభ్యులతో కూడిన ప్రతినిధి వర్గమొకటి ఫ్రెంచి ప్రభుత్వంతో సంప్రదించడానికి నేటిరాత్రి ఇక్కడకు వచ్చినది. ఫ్రెంచి ఇండియా ప్రభుత్వంలో పరిపాలనా శాఖ మంత్రి గూబెర్ కదుణేంద్ర మొదలియార్, బాలసుబ్రమణ్యపిళ్లెలు ఈ ప్రతినిధివర్గసభ్యులు డిసెంబర్ 11 వ తేదీన ఈ ప్రాంతాలు ఫ్రెంచి యూనియన్లో ఉండటమా లేక ఇండియాలో చేరటమా అన్న అంశంమీద జనవాక్యం నిర్వహించబడ్డ తరువాత వాటి భవిష్యత్తు ఎట్లా ఉండవలసినదీ వీరు ఫ్రెంచి ప్రభుత్వంతో చర్చిస్తారు

కాంగ్రెసుకు కుమారన్ విజ్ఞప్తి

కాలికట్, జూలై 13 'మాహే మహాజనసభ అధ్యక్షుడు ఐ ఆర్ కుమారన్ ఈ ప్రకటన చేసెను —

"ఫ్రెంచి ఇండియా ప్రజల మనస్సులలో తమ భవిష్యత్తు విషయమై ఏమైనా అపోహలు ఆశంకలు ఏర్పడి ఉంటే, అవి అన్నీ, జయపూర్ కాంగ్రెసు తీర్మానం వల్లను, భారత ప్రభుత్వం తరపున పండిట్ నెహ్రూ చేసిన వాగ్దానముల వల్లను ఈ పాటికి నివర్తిఅయి వుండవలెను ఇండియాలో ఫ్రెంచిఇండియా సుప్రక్రమంగా కలపవలెను. అన్నది ప్రజాభిప్రాయసారంగానే నిర్ణయించబడుతుందని పండిట్ నెహ్రూ హామీ ఇచ్చియున్నారు. ఇండియా ప్రభుత్వమూ కాంగ్రెసు, ఫ్రెంచి ఇండియా ఘోభాగములలోని ప్రస్తుత స్థితిగతులను సరిగా ఆకళించుకొని అక్కడిజాతీయశక్తులను బలపరచిసమ్యమైన మార్గమున నడిపించవలెననివిజ్ఞప్తి చేయుచున్నాను."

మాహేకు మద్రాసు నుండి బియ్యపు సప్లయి నిలుపుదల

కాలికట్, జూలై 13 జూలై 31 వ తేదీనుండి మాహేకు బియ్యపు సప్లయి నిలిపి వేయబడుతుందని మలబార్ కలెక్టరు ఫ్రెంచి అధికారులకు తెలియజేసెను.

రాజకీయ బాధితులకు తిరిగి ఉద్యోగాలు

న్యూఢిల్లీ, జూలై 13 జాతీయోద్యమంలో పాల్గొన్నందుకు భర్తరఫు చేయబడిన ప్రభుత్వోద్యోగుల నందరినీ వీలైనంత రకు తిరిగి పనిలోకి దీసుకొనడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించింది ఈవిషయమై మకములన్నీ ఫెడరల్ పబ్లిక్ సర్వీస్‌కమీషన్ చేతిమీదుగానే జరుగవలె రాజకీయ బాధితులు ఏ ఉద్యోగంలో ఏ గ్రేడులో ఉండగా భర్తరఫు చేయబడినో, తిరిగి ఆ ఉద్యోగంలోనే ఆ గ్రేడులోనే చేర్చుకొనబడుదురు. రాష్ట్రప్రభుత్వోద్యోగులనుండి బర్తరఫు అయినరాజకీయ బాధితులందరికీ పబ్లిక్ సర్వీసు ఉద్యోగాలు ఇప్పించవలసిందని భారత ప్రభుత్వం రాష్ట్రాలకుకూడా ఉత్తర్వు చేయనున్నదని తెలిసెను.

పుదుకోట్ట పరిపాలన

మదరాసు, జూలై 13 పుదుకోట్ట ప్రాంతమును తిరుచినాపల్లి జిల్లాకు చేర్చుటకు మదరాసుప్రభుత్వం నిర్ణయించినది. పుదుకోట్ట కేంద్రముగ ఇది ఒక ప్రత్యేక రెవిన్యూ డివిజనుగ వుండును.

కృష్ణాజిల్లాలో కాంగ్రెస్ వారి హత్యలు

ప్రభుత్వానికి సవాల్

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కాకాని వెంకటరత్నంగారి ప్రకటన

విజయవాడ, జూలై 10 పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు కాకాని వెంకటరత్నంగారు యీ క్రింది ప్రకటన జేయుచున్నారు కృష్ణా జిల్లాలో కాంగ్రెసు వారులహత్యలు ప్రభుత్వానికి సవాల్‌గా యున్నవని చెప్పకతప్పదు యీ నెల 2-వ తేదీని కొణిజర్లలో దేవభక్తుని సత్యనారాయణ, మల్లవరంలో కోరుకొండ రామారావు, 4-వ తేదీని దావాజిగూడెంలో ఆళ్ళ రామకోటయ్య, కొరంబూడి వంకట సుబ్బారావుగార్లు వారంరోజులలో 5 గురు కమ్యూనిస్టులు చిత్రవధలకు గురిఅయ్యారు.

మే 9 వ తేదిని ప్రధాని విజయవాడ వచ్చినప్పుడు, జూన్ - జూలై నెలలలో కమ్యూనిస్టులు సాగించబోవు హత్యాకాండ, ప్రజలలో కలిగించబోవు భీతాహము - ప్రభుత్వ కర్తవ్యమునుగూర్చి మా జిల్లా కాంగ్రెసు కమిటీ మెమొరాండములో తెలిపితిమి. "కాంగ్రెసు పాసిస్టు ప్రభుత్వానికి తుదిరోజులు వచ్చినాయి. కాంగ్రెసు గూండాలను హతమార్చి - ప్రజాపరిపాలన నెలకొల్పు పోరాటమునకు తయారు కండని వేలకొలది కరపత్రములు బహిరంగముగా గ్రామాలలో పంచుతూ కాంగ్రెసు వర్కర్లను చిత్రవధలు జేస్తున్నారు. గ్రామాదులలోని ప్రజల దుస్థితి ఎట్లున్నదో! ప్రభుత్వాన్ని నడపు మంత్రులుగాని, శాసనసభ్యులుగాని దయజేసి చూస్తే తెలుస్తుంది ప్రభుత్వము రక్షణ యివ్వలేదనే అపనమ్మకము ప్రజలకు కలిగించుస్థితి చేతులారా ప్రభుత్వమే తెచ్చుకున్నదని చెప్పక తప్పదు. కమ్యూనిస్టులకు దగ్గర బంధువయిన నూ కాంగ్రెసు వర్కర్లను చిత్రవధలచేయుట మానుటలేదు. కమ్యూనిస్టులకు లేని బంధుప్రీతి - మిత్రత్వము, మంత్రివరేణ్యులకు యమ్. ఎల్. ఏ. లకు కలుగుటయే యీ అనర్థకాని కంతకూ మూలకారణం కమ్యూనిస్టులమీద ప్రభుత్వము చూపుతున్న, అప్యాయత—కాంగ్రెసువారుల చిత్రవధగా తయారయింది. హైకోర్టు ద్వారాగాని, డిపార్టుమెంటు ద్వారాగాని, సిపార్సులు లేకుండా, డిటెన్యూగా యున్న ప్రముఖ కమ్యూనిస్టు వకరిని 'మే'లో హోం డిపార్టుమెంటు విడుదలజేసింది. ఆ కామ్రేడు గ్రామానికి వచ్చిన 3 వ దినమునాడే 'అండర్ గౌండు' అయ్యాడు రెండుచోట్ల జరిగిన కాంగ్రెసువారుల హత్యలలో పాల్గొన్నట్లుకూడ తెలుస్తున్నది. ఏ ఎం.ఎల్ ఏ యీ పుణ్యము కట్టుకున్నాడో తెలియదు. భాగ్యతగల శాసనసభ్యుని మోమాటమునకు హోం డిపార్టుమెంటువారు లొంగక తప్పిందికాదు. ఇదేవిధముగా పెదోలులో వదలినవారు జరుపుచున్న మాయ నాటకాలు, యీ జిల్లాలో అనేకమున్నవి

ఈ స్థితిలో గ్రామా లెట్లుంటవో పరిపాలకులు ఆలోచించుకోండి! కాంగ్రెసు పేరు చెప్పుకొని కమ్యూనిస్టుల కిరాతక కృత్యాలకు వాతి బడుటా? కమ్యూనిస్టులకు దాసోహమనుటా? రెండే సమస్యలు ప్రభుత్వమువారిముందున్నవి పరిపాలకులు అలసత్వమువలన ఏది కమ్యూనిస్టులు కావాలని కోరుచుండిరో ఆ పరిస్థితికి గ్రామాలను దింపేస్థితికి తీసుకొని పోవుచున్నారని చెప్పకతప్పదు. 30 మంది కాంగ్రెసువారులు కమ్యూనిస్టులు చిత్రవధలు చేశారు కాంగ్రెసువారుల ప్రాణాలు కమ్యూనిస్టులకు చులకనై పోయినవి. అశాకమంది కాంగ్రెసు వర్కర్లను, చంపుతామని నోటీసులు జారీ చేశారు. పేరు చెప్పి చంపుతూనే యున్నారు

ఈ జిల్లాలో కమ్యూనిస్టుల చిత్రహింసలకు గురియైనంతమంది, స్వాతంత్ర్య పోరాటములోనైనా, ఆహుతికాలేదు స్వాతంత్ర్య సంపాదనలో ఆహుతి అయితే మృతవీరులకుగాని, వారి సంతతికి గాని సంతృప్తియుండేది నేడో, కటిక కిరాతకులయిన, కమ్యూనిస్టులచే చిత్రవధలకు పాల్పడవలసి వచ్చుట ఎందుకొంకా! మని, పరిపాలకులను, శాసనసభ్యులను అడుగుచున్నాను ప్రజలగోడు ఎందుకని యీనాళ్లు మీరు పెడచెవిని పెట్టితే, "యీవాడు కొందరి సంతు- మరికొంతి కాబానికి మిగిలినవారి సంతు" యని నుర్తించుకోండి! కమ్యూనిస్టులు ఈవాడు చప్పుమన్న మాటలు, చేష్టలు, నేడే యీ స్థితిలో యుంటే వారు కోరుచున్న ప్రజారాజ్యములో జరుగబోవునది ఎటుంటుందో చెప్పనక్కరలేదు కమ్యూనిస్టులు వాక్స్వాతంత్ర్యము కావాలని కోరుతున్నారు ఆ వాక్స్వాతంత్ర్యము నూటలో, కాంగ్రెసువారులు కావాలంటే చిత్రవధ అవుతాయి 'నో అండ్ ఆర్డర్' ప్రగలందుకూ పాలించాలంటు ది ప్రభుత్వము దానిననుసరించేవాక్స్వాతంత్ర్యము, పౌరస్వాతంత్ర్యము కావాలంటారు కమ్యూనిస్టులు. అలా అండ్ ఆర్డరును ధిక్కరించి కాంగ్రెసువారుల గొంతుకలు కోస్తున్నారుకమ్యూనిస్టులు కమ్యూనిస్టుల పాలనీ వ్యతిరేకించిన వారి విషయములో కమ్యూనిస్టులకు 'లా లేదు' 'ఆర్డరూలేదు' ప్రభుత్వమువారు యిప్పటికయినను యీ విషయాన్ని గ్రహిస్తారా? కాంగ్రెసువారులకు, వర్కర్లను చేతగాని అసమర్థులుగా, కమ్యూనిస్టులు భావించారు ప్రభుత్వము, పరిపాలన, న్యాయము, రక్షణ యున్నదని చూస్తున్నాము. పైభావన వ్యర్థమా? యని ప్రశ్నించుతున్నాము ఏదో ఒకటి తేల్చవలసిన సమయము ప్రభుత్వముమీద నున్నదని మనవిజేయుచున్నాను.

అమృతలూరు కమ్యూనిస్టులకు శిక్షలు

తెనాలి, జూలై 11 యీ తాలూకా అమృతలూరు కమ్యూనిస్టులకు తెనాలి డిప్యూటి కలెక్టరుగారు మొన్నటిదినం ముప్పదిమందికి వకొక్కరికి 5 నారాల చొప్పున కరినశిక్ష విధించుచూ తీర్పు జెప్పిరి (స్వ. వి)

ప్రముఖ కమ్యూనిస్టు అరెస్టు

పొన్నూరు, జూలై 12 సంవత్సరం నుంచి అజ్ఞాతివాసంలో ఉంటూ, ఒక కేసులో కావలసిఉన్న దావులూరి సుబ్బారావు అనే ప్రముఖ కమ్యూనిస్టును జూలూడి సబ్‌నెస్పెక్టరు వెంకాయ్యా రావుగారి నాయకత్వాన ఒక పోలీసుదళం నిన్న పస్చలతాడిపర్రులో అరెస్టుచేసినది. ఇతనిని ఒంగోలు జాయింటు మేజిస్ట్రీయు కోర్టుకు పంపించారు (స్వ. వి.)

హైదరాబాదులో మిలిటరీ ప్రభుత్వం

విమర్శలకు భారత సర్వసేనాని సమాధానం

నాగపూర్, జూలై 13 భారత సర్వసేనాని జనరలు కరియప్పగారు నేడుదయం నాగపూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇట్లు చెప్పిరి

ఇండియా గవర్నమెంటు సైనికాభివృద్ధి చేయదలంచినది. దేశరక్షణకే గాని దండయాత్రలకు కాదు. సైన్యం అనే దానికి రాజకీయపార్టీలతో సంబంధంలేదు అమలులోనున్న ప్రభుత్వవర్గము యెడల భక్తికలిగి వ్యవహరించుటయే సైన్యం యొక్క ధర్మము.

విశ్వవిద్యాలయములందు పరీక్షలుప్యాస యినవారికి సైనిక శాఖలోనుంచి ఉద్యోగాలు లభించగలవు.

హైదరాబాదులో ఉన్న మిలిటరీ గవర్నమెంటు యెడల ప్రజలు అసంతృప్తి జెందియున్నారను మాట అసత్యం. అచటి సైనికాధికారులకు అచటి ప్రజలు అనేక విధములుగా తోడ్పడుతున్నారు

సైన్యంలో ఉండేవారికి మద్యపానమును పూర్తిగా నిషేధిస్తే సైనికులు మద్య నిషేధ శాసనమునే ఉల్లంఘిస్తారు. కనుక, మితంగా త్రాగుచుండునట్లు చూడవలెను. సైనికులు చాలా కష్టపడాలి. కనుక వారికి కొద్దిగా మద్యపానం ఉండాలి.

సైన్యంలో అందరికీ శిక్షణ యిచ్చుటకు ఇంగ్లీషుభాష దివ్యమైన బోధనా భాషగా నుండగలదు ఇంకొక భాష ఇంగ్లీషుకు బదులుగా ఉండదగినంత వ్యాప్తిలోనికి వచ్చేవరకు ఇంగ్లీషునే వాడవలెను.

హైద్రాబాదుకు మధ్య భారత్ గోధుమలు

ఇందూరు, జూలై 13: హైద్రాబాదుకు మధ్య భారత్ నుంచి గోధుమలు దిగుమతి అవుతాయని, అవి ముఖ్యంగా విత్తనాల క్రింద ఉపయోగించవచ్చుననీమధ్యభారత్ ఆహారశాఖవారు తెలియజేశారు.

మధ్యభారత్‌లో ఈ యేడు గోధుమ ధాన్యం పుష్కలంగా పండింది. అందువల్ల ఆ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వం కేటాయించిన ప్రకారం 2 వేల టన్నుల గోధుమలు సి. పి హైద్రాబాదు, సి పి లకు పంపడానికి అవకాశం లభించింది.

మిలిటరీ గవర్నరు సహాయనిధి

సికింద్రాబాదు, జూలై 13. నల్గొండ జిల్లాలో రూ 52,787-15-0 వరంగల్ జిల్లాలో రూ 41,007-6-0 మిలిటరీ గవర్నరు సహాయనిధికి వసూలైనవి.

గుంటూరు మ్యునిసిపలు ఎన్నికల కార్యక్రమము

మదరాసు, జూలై 13 —గుంటూరు మ్యునిసిపలు ఎన్నికలకు ఈ క్రింది కార్యక్రమమును ప్రభుత్వం నిర్ణయించినది.

నామినేషనులు 1949 ఆగస్టు 3; నామినేషనుల పరిశీలన ఆగస్టు 6, సికర నామినేషనుల జాబితా ప్రకటన అప్పీలులేనిచో ఆగస్టు 11; అప్పీలు వున్నచో ఆగస్టు 16, ఓట్లు తీసుకొనుట ఆగస్టు 29; ఓట్ల లెక్కింపు ఆగస్టు 30.

ఆంధ్ర కన్వెంషను

సరిహద్దుసంఘం వైఖరి

మదరాసు, జులై 14 ఆంధ్ర సరిహద్దు సంఘ కార్యవర్గంవారు 12, 13 తేదీలందు సమావేశమయి, 20 వ తేదీన బెజవాడలో జరగనున్న ఆంధ్ర కన్వెంషనందు నాయకత్రయ నివేదికనుగూర్చి చర్చించునపుడు మదరాసునగర ప్రతినిధుల వైఖరి నిర్ణయించుటకు చర్చించి, యీ దిగువరీతి తీర్మానించిరి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు యీ కన్వెంషనుసభ జరిపే పూచీవహించినందుకు సంతసించుచు, ప్రతినిధులంతా ఎక్కువగాచేరి సభ జయప్రదంగా చేయాలని యీ కమిటీవారు కోరుచున్నారు. 16, 17 తేదీలందు కన్వెంషను జరపాలని యీ సంఘాధ్యక్షులు చేసిన ప్రకటన రద్దు చేయబడెను

కన్వెంషను సభకు యీ దిగువవారు ప్రతినిధులుగ ఎన్నుకోబడిరి

బులుసు సాంబమూర్తిగారు, టి. ప్రకాశంగారు, ఎం కె. వి. రెడ్డి, సర్ కొంరి రామమూర్తి, లెఫ్. కర్నలు టి. ఎస్ శాస్త్రి, కర్నలు జి. ఎస్. నాయుడు, డి॥ బి॥ ఆర్. సుబ్బయ్యనాయుడు, సామి వెంకటాచలం చెట్టి, బి. ఎస్. శర్మ, జలగం సుబ్రహ్మణ్యంనాయుడు, గద్దెరంగయ్యనాయుడుగార్లు ఇంకా వెళ్లదలచిన వారికి ప్రతినిధిహోదా ఒసంగటకు అధ్యక్షులకు అధికారము ఒసంగబడినది.

కార్యవర్గసభకు యీ దిగువవారుగూడ ప్రత్యేకాహ్వానంపై హాజరయిరి. అధ్యక్షులు బు. సాంబమూర్తిగారు, ఎం కె. వి. రెడ్డిగారు, సామి వెంకటాచలంచెట్టిగారు, ఆర్. సుబ్బయ్యనాయుడు, ఎస్. రామభద్రరాజు, కొంరి అచ్చుతరామయ్యగారు.

త్వరలో మాస్టర్ తారాసింగ్ విడుదల

తూర్పు పంజాబు మంత్రి సూచన

అంబాలా, జులై 12: తూర్పు పంజాబు ప్రభుత్వ పారిశ్రామిక మంత్రి సర్దార్ ఉజ్వల్‌సింగ్‌గారు 'మాస్టర్ తారాసింగ్‌గారిని త్వరలో విడుదల చేయటానికి సావకాశమున్నది' అని సూచన ప్రాయంగా తెలియజేశారు

గురుద్వారంలో జరిగిన ఒక సిక్కు సమావేశంలో ప్రసంగించుతూ ఆయన ఇలా అన్నారు.

"భాషా సమస్య త్వరలో తేలిపోతుంది. అందుచేత యికను ఆ ఆందోళన సందర్భంలో నిర్బంధించబడిన తారాసింగ్‌గారిని ప్రభుత్వం, నిఘాలో వుంచవలసిన పనేమీవుండదు. ఈ ఆందోళనలో నిర్బంధించిన యితరులను చాలామందిని ప్రధాని మామసేన్‌సాచార్ ఇప్పటికే విడుదల చేయించారు. సిక్కులు ఎట్టి ఆవేశమూ ప్రదర్శించరాదు అన్నారు.

త్వరలో పెట్రోలు రేషను తగ్గింపు?

పెట్రోలు కంపెనీలు వెలను డాలర్లలో ఇమ్మన్న ఫలితం

న్యూఢిల్లీ, జులై 13 త్వరలోనే పెట్రోలు రేషను చాలాభాగం తగ్గింపు చేయటం జరగవచ్చునని తెలుస్తున్నది ఇదివరదాకా ఇస్తున్న రేషనుకు పైన సగాన్ని పెంచుతూ ఇటీవల చేయబడ్డ ఉత్తరువు చాలా త్వరపడి చేసినట్లు తెలుస్తున్నది ఎందువల్లనంటే మనకు సప్లయి చేసే పెట్రోలు ఖరీదును స్టర్లింగ్‌లో తీసుకొనటానికి అంగీకరించిన విదేశ కంపెనీలు ఇప్పుడు డాలర్లలోనే వెల్లించాలని పట్టుపట్టినవి. దీనివల్ల మనస్టర్లింగ్ నిలవలేకాక డాలర్లుకూడా ఖర్చుపెట్టవలసి రావటం జరుగుతుంది కనుక విలువయిన డాలర్లను పెట్రోలుకింద ఖాళీ చేసుకొనటానికి ప్రభుత్వం ఇష్టపడటంలేగు.

ఈ మధ్య పెంచిన సగం రేషన్లను తోసివేయటమేకాక వెనుకటి రేషన్లు కూడా తోయబడుతవని తెలుస్తున్నది

జనము ఎగుమతులపై నిషేధాల తొలగింపు

దేశంలో నుడిజనము సాగుబడి ఎక్కువైనందువల్ల ఈ డిసెంబర్ 31వ తేదీవరకూ నుడిజనము, బస్తాల ఎగుమతులను స్వేచ్ఛగా జరుపుకోవచ్చునని భారత ప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించింది

గింకో ద్రవ్యచలామణీ ప్రాంతాలకు (డాలర్ ప్రాంతం మొదలు) 1950 జూన్ వరకు స్వేచ్ఛగా ఎగుమతులు చేసుకోవచ్చునని, 1949 డిసెంబర్ తరువాత సులభ ద్రవ్యచలామణీ ప్రాంతాలకు చేసే ఎగుమతులపై వచ్చే నవంబర్‌లో ఒక ప్రకటన చేయబడుతుందని భారత ప్రభుత్వం ప్రకటించింది (స్వ. వి)

భారత సంస్థానాల రాజ్యాంగ వ్యవస్థలు

రావ్ కమిటీ నివేదికపై ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, జులై 13 కిందటి సోమవారంనాడు తాను సూచించినట్లుగా భారతప్రభుత్వం సంస్థానాల రాజ్యాంగవ్యవస్థలను చర్చించటానికి ఈ నెల 18, 26 తేదీలలో రెండు ముఖ్య సమావేశాలను ఏర్పాటుచేసినదని ఆంధ్రపత్రిక విలేఖరి వ్రాస్తున్నాడు 18వ తేదీన జరిగే సమావేశంలో భారత సంస్థానాల మంత్రి సర్దార్ పటేల్, సంస్థానశాఖా సలహాదారు వి. పి మీనన్‌తో కలిసి, సంస్థానాల రాజ్యాంగవ్యవస్థమీద సర్ బి. ఎన్ రావ్ కమిటి సమర్పించిన నివేదికపై సంస్థానసమాఖ్యల ప్రధానులతో చర్చిస్తాడు. భారత రాజ్యాంగపరిషత్తే సంస్థానాలన్నిటినీ కలిపి ఒకే విధమైన రాజ్యాంగాన్ని తయారుచేయాలని రావ్ కమిటీ సూచించింది.

26వ తేదీ సమావేశంలో సంస్థాన సమాఖ్యలు సమర్పించిన సామంతవిడబోపు ప్రమాణ పత్రాలను, తిరువాన్కూర్-కొచ్చిన్ సమాఖ్య సమర్పించిన పత్రంతో సమన్వయించేట్లు సవరించే విషయమై చర్చ జరుగుతుంది. సంస్థానాల సైన్యాలను భారతసైన్యంలో కలుపుకొనటానికి వీలుగా వాటి నాణ్యతను అభివృద్ధిచేసే విషయమైకూడా ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. కాశ్మీర్ సంస్థాన సేనలు ఈ విధంగానే భారతసైన్యంలో కలిపివేయబడినవి (స్వ వి.)

భారత పారిశ్రామిక వాణిజ్యమండలివిజ్ఞప్తి

కలకత్తా, జులై 23 కలకత్తా పరిస్థితులు విషమించి వ్యవహారం చేతులు దాటకముందే కేంద్రప్రభుత్వం జోక్యం కలిగించుమని శాంతిభద్రతలను నెలకొల్పాలని భారత పారిశ్రామిక, వాణిజ్యమండలి భారత ప్రభుత్వానికి సమర్పించిన ఒక నివేదికలో విజ్ఞప్తిచేసినది. తక్షణం శాంతి భద్రతలను నెలకొల్పటానికి ప్రభుత్వం ఎంతటి తీవ్రచర్యలనైనా తీసుకోవాలని ఈ మండలి కోరినది.

"కలకత్తాలో జరుగుచున్న దౌర్జన్యాలకు ముఖ్యంగా పారిశ్రామిక సంస్థలే గురి అవుతున్నా చేసేవారి ఉద్దేశ్యం ప్రజలకు భయోత్పాతం కలిగించి అరాజకం కలిగిద్దామనే. పారిశ్రామిక కార్మికులను మోసంచేసి తమపనులకు ఈ దౌర్జన్య ప్రోత్సాహకులు ఉపయోగించుకొనటానికి ప్రయత్నిస్తున్నారు. కాని పారిశ్రామిక తగాదాలకూ దౌర్జన్యచర్యలకూ ఎటువంటి సంబంధమూలేదు అందువల్ల కలకత్తా దౌర్జన్యాలను శాంతిభద్రతలకు భంగకారులుగా మాత్రమే పరిగణించాలి" అని వాణిజ్య మండలి నివేదిక హెచ్చరిస్తున్నది

కార్మిక నాయకుని హెచ్చరిక

బెంగాల్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి, రాష్ట్ర శాసనసభ్యుడూ అయిన జదేవ్‌సేన్ నేడు పండిత నెహ్రూనికలుసుకుని రాష్ట్రంలో కార్మిక సమస్యలనుగురించీ, కాంగ్రెస్ లో అవినీతినిగురించీ 12 పేజీల నివేదిక నొకదానిని సమర్పించాడు

రాష్ట్ర ప్రభుత్వానికి సక్రమమైన కార్మిక విధానమేలేదు ఒక పంచవర్ష ప్రణాళికను వేసుకొనటం అవసరం రాష్ట్రంలో అభ్యుదయ దృక్పథంగల వారితో కాంగ్రెసుపార్టీని ప్రభుత్వాన్నీ తిరిగి నిర్మించాలి. జమీందారీలను రద్దు చేయటం, పోలీసు కాల్పులపై న్యాయ విచారణలు జర

స్టర్లింగ్-డాలర్ ప్రతిష్ఠంభనము

కామన్‌వెల్తు ఆర్థికమంత్రుల చర్చలు

లండన్, జులై 14 అమెరికా సంయుక్త రాష్ట్రములు కామన్‌వెల్తునందరి వివిధదేశములలో బాహుళ్యముగా పెట్టుబడులు పెట్టు అవకాశము కన్పించుచుండె కామన్‌వెల్తు ఆర్థికశాఖమంత్రులు స్టర్లింగ్-డాలర్ ప్రతిష్ఠంభనము విషయమై నిన్న రహస్యముగా ప్రారంభించిన చర్చలను నేడు సాగించిరి.

అమెరికా పెట్టుబళ్ళను ఆస్ట్రేలియా సంతోషపూర్వకముగా ఆహ్వానించునని, కాని అమెరికావారి మరకులు ఉదారముగా లేవని సంభాషణలు ప్రారంభమగుటకు పూర్వము ఆస్ట్రేలియా ప్రతినిధి జాన్ డెడ్ మెన్ సూచన గావించెను

స్టర్లింగ్—డాలర్ ప్రతిష్ఠంభనమును సెప్టెంబరులో వాషింగ్టనునందు అంతర్జాతీయ ద్రవ్యనిధికి నివేదింపవలెనని గ్రీస్, కెనడా, అమెరికా గమించిన నిర్ణయమును కామన్‌వెల్తు ఆర్థికశాఖమంత్రులదివరకే అంగీకరించియుండిరి వాషింగ్టన్ సమావేశములలో బ్రిటిష్ కామన్‌వెల్తు అంతటికి బ్రిటిషు ఖజానామంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ప్రాతినిధ్యము వహింపవలెనా లేక తొమందరు ద్రవ్యనిధి సభ్యులుగాను లేక పర్యవేక్షకులుగాను హాజరు కావలెనా అనునవి విషయమును సభవారిప్పుడు విచారించుచున్నారని తెలియుచున్నది

రెండుగంటలు సభ జరిపి ఆర్థికశాఖ మంత్రులు సభ చాలించిన తరువాత న్యూజిలాండ్ ప్రతినిధి వాల్టర్ నాష్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగించుచు డాలర్ల లోటును తొలగించుటకు దీర్ఘకాల పద్ధతులను కనుగొను విషయమై సభలో చర్చలు సంతృప్తికరముగా సాగినవని చెప్పెను. నూనె సరఫరాలలో కామన్‌వెల్తును స్వయంసమృద్ధము గావించు విషయమై నేటి ఉదయము చర్చలు జరిగెనను విషయమును ఆయన దృవపరిచెను సంభాషణలు సరళముగా సాగుచున్నవని పాకిస్థాన్ రాయబార వర్గమునకు సన్నిహితులగు వారు చెప్పిరి రేపు ఉదయము ఆర్థికశాఖ మంత్రులు మరల సమావేశమగుదురని పాకిస్థాన్ ఆర్థికశాఖమంత్రి గులామ్ మహమ్మద్ గారు చెప్పిరి.

ప్రవీణుల సభ

కామన్‌వెల్తు ఆర్థిక మంత్రుల సలహాదార్లు, ప్రవీణులు నేటి ఉదయము డాలర్ - స్టర్లింగ్ సంభాషణలను మరల సాగించిరి మంత్రులకు సహాయ భూతముగా నుండు విషయాల సేకరణకై వారు మంత్రుల కంటె ఒక గుంట ముందుగా సమావేశమైరి.

కామన్సులో క్రిప్స్ ప్రకటన

లండన్, జులై 14 • బ్రిటిష్ ఖజానా శాఖామంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ నేడు కామన్సుసభలో బ్రిటన్ ఆర్థికస్థితి విషయమై చర్చ ప్రారంభించుచు తా నిటీవల అమెరికన్ ఖజానాశాఖ కార్యదర్శి జాన్ స్నిండర్‌తోను, కెనడా ఆర్థికశాఖమంత్రి ఆబట్‌తోనూ గావించియుండిన చర్చలు అత్యంత ప్రయోజనకారులయ్యెనని ప్రకటించిరి.

కామన్‌వెల్తు ఆర్థికశాఖమంత్రులాగ్గురు, ఇంకా రెండు కామన్‌వెల్తు రాయబారవర్గముల నాయకులు ప్రేక్షకస్థానములలోను పవిష్టులైయుండిరి. సభాసదులు హర్షధ్వానములు గావించుచుండ కామన్‌వెల్తు ప్రతినిధులు సభకు విచ్చేసినందుకు సర్ స్టాఫర్డు క్రిప్సు సంతసము వెలిబుచ్చెను

స్నిండర్, ఆబట్ గారలతో తన సంభాషణలను, కామన్‌వెల్తు ఆర్థికశాఖమంత్రుల సభాప్రారంభమును దృష్టిలో నుంచుకొన్న ప్పుడే గత మూడు మాసములస్థితి బాగా స్పష్టము కాగలదని సర్ స్టాఫర్డు చెప్పెను. ఈ సంవత్సర మధ్యమ పాదాంతమున బ్రిటన్ ఆర్థికస్థితి చిన్నస్థాయిలో ఖజానాశాఖ మంత్రి లెక్కలు తెలుపుచు డాలర్ ప్రాంతమునందలి వ్యాపారములో బ్రిటిష్ లోటు ప్రభుత్వమువారు అందినా వేసినదానికంటె అడుగోట్ల పౌన్లు హెచ్చని చెప్పిరి

ప్రభుత్వభవనంలో రాగి ఓగిరం

ఒరిస్సా ముందడుగు

కటక్, జులై 14 ఒరిస్సా ప్రభుత్వ భవనాలలో ఇచ్చే విందులో ఇకముందు నుంచి వరి మొదలైన ధాన్యాలతోచేసిన ఓగిరాలకు బదులు రాగిఅనే ధాన్యపు జాగిరంగూడా వినియోగింప బడుచుంది

ఇటువంటి ధాన్యాలను హీనంగా చూడటం సమ్యంగా లేదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇటువంటి ఉత్తర్వును జారీ చేసింది.

3 వందల గ్రామాలలో 5 లక్షల మంది వయోజనులకు విద్యా బిక్ష

భారతప్రభుత్వ ప్రోత్సాహంతో ఢిల్లీ రాష్ట్రానికి పంచవర్షప్రణాళిక

న్యూఢిల్లీ, జులై 14 ఢిల్లీ చుట్టూ ఉన్న 3 వందల గ్రామాలలో 5 లక్షల మంది వయోజనులకు విద్యావంతులనుచేసే దుకుగాను పంచవర్ష ప్రణాళికను ఒకదానిని భారతప్రభుత్వ విద్యాశాఖవారు సిద్ధం చేయిస్తున్నారు ఇందుకోసం దాదాపు 14 లక్షల రూపాయలు ఖర్చుకాగలవని అంచనా వేస్తున్నారు

ఈ గ్రామాలనుంచి 25 మంది కార్యకర్తలను ఎన్నుకోవాలని వీరు మూడు నాలుగు నెలపాటు ఒక 25 గ్రామాలలో విద్యాప్రచారం సాగించవలసి వుంటుందని తెలుస్తున్నది

గ్రామాలలో పుస్తక భాండాగారాలను నెలకొల్పడం, గ్రామారోగ్యవిషయములో గ్రామస్థులకు శిక్షణ ఇవ్వడం, సాంఘిక విద్యాభివృద్ధికని నాటకాలు ఆవీ వేయిస్తూ ఉండడం, శిల్పకళ, చిత్రకళలలో శిక్షణ నీయడం మొదలైనవి వీరి కార్యక్రమంలోని కొన్ని అంశాలు.

తమ తరువాత ఆ గ్రామాలలో ఈ కార్యక్రమాన్నంతా కొనసాగించడానికి గాను ఒక కార్యకర్తనుగూడా వీరు తయారుచేయవలసి వుంటుంది.

ఢిల్లీ రాష్ట్ర విద్యాశాఖా డైరెక్టరు ఈ విషయాన్ని గూర్చి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, తాము ఈ పథకాన్ని అమలు జరపాలనే కుతూహలంతోనే ఉన్నామని, తమకు అటువంటి సావకాశం కల్పించడమే తరువాయి అని చెప్పారు.

ప్రస్తుతం ఒక 25 గ్రామాలలో మా కార్యక్రమాన్ని కొనసాగించడానికి 42 మంది ప్రచారకులు నియమింపబడ్డారు. వీరు ఈమధ్యనే నజఫాగర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందారు

ఈ పద్ధతిని నెమ్మదినెమ్మదిగా ఇతర రాష్ట్రాలలో గూడా ప్రవేశపెట్టగలరని భావిస్తున్నారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ కార్యకర్తల సభలో నెహ్రూ హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

లవు. బాంబులు విసిరితేనూ, ద్రావకపు బుడ్లు వాడితేనూ, కమ్యూనిస్టు సమాజం నిర్మితం కాదు. విప్లవమంటే సమాజ స్థితిలో మార్పును తీసుకురావడం కాని ఈ పరిస్థితిని కౌర్జన్యంతో మార్చడం అసాధ్యం. ఇందువల్ల ఒక వ్యక్తియొక్క అభిజాతభావం మారిలదని భావించడం గూడా పొరపాటే. అయినా బాంబులు విసిరినంతమాత్రం చేతనే అంతా విప్లవ వీరులుకారు.అట్లా విసిరేవాడుప్రక్రియలో కరడుగట్టి అభివృద్ధినిరోధకుడుగూడా అయి వుండవచ్చు దేశంలో ప్రస్తుతం ఏర్పడి వున్న పరిస్థితులలో ఉత్పత్తిని స్థంభింపజేయడం అభివృద్ధినిరోధకుని చర్యే అవుతుంది

దేశంలో పరిశ్రమలన్నీ జాతీయం కావాలంటున్నారు ఇది క్రమక్రమంగా జరగితే బాగుంటుంది. పరిశ్రమలు జాతీయం ఎట్లాగూ చేయబడతాయి అందుకు తగిన వాతావరణం కల్పించబడుతుంది కాని ప్రస్తుతసమస్య ఇదికాదు. ప్రస్తుతం ఉత్పత్తి ఎక్కువ కావాలి.

కొన్ని పరిశ్రమలను వెంటనే జాతీయం చేయవలసి వుంది దీనితో ఆ పారిశ్రామికులకు ఇవ్వవలసిన ముదరాసమస్య బయలు దేరుతుంది జాతీయం చేయబడిన పరిశ్రమలకు ముదరా ఇవ్వడం అనేది కాంగ్రెస్ పద్ధతి.

పండిట్ నెహ్రూ తన ఉపన్యాసంలో దక్షిణ కలకత్తా నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలనుగూర్చిగూడా ప్రసంగించారు ఎన్నికల ప్రచారంకోసం కాంగ్రెస్‌వారు సభ పెట్టుకుంటే దాన్ని కొంతమంది పాడుచేశారు దాని తరువాత కాంగ్రెసు మళ్ళీ సభ పెట్టలేదు. కాని నేనే అటువంటి చిక్కులో పడివుంటే వందలు వేలు బహిరంగ సభలు జరిపివుండేవాణ్ణి అని పండిట్ నెహ్రూ అన్నారు.

కాంగ్రెస్ భవిష్యత్తునుగూర్చి నాకు అంతగా చింతలేదు నేను చింతించేదల్లా భారతదేశ భవిష్యత్తు ఏమవుతుందా? బెంగాలు భవిష్యత్తు ఏమవుతుందా? అనే బెంగాలులో కాంగ్రెస్ అన్నా, కాంగ్రెసు ప్రభుత్వమన్నా అసంతృప్తి బయలు దేరిందని నాకు తెలుసు కాంగ్రెస్‌వారుగు తమ హృదయాలను పరీక్ష చేసుకోవాలి ఈ అసంతృప్తికి కారణంఏమైవుంటుందో తెలుసుకోవాలి ఈ పరిస్థితినుంచి బయట పడగలమార్గం ఏదో వారు నిశ్చయించుకోవాలి కాంగ్రెసుకు, కాంగ్రెస్ నడుపుతున్న ప్రభుత్వానికి ప్రజలలో మమకరిడి తిరిగి ఎట్లా వస్తుందో వారే విచారించుకోవాలి

ప్రజాభిమానం ఏమిటో తెలుసుకోడానికి, నిజమైన ప్రజా ప్రతినిధులెవరో నిశ్చయించి, వారిని అధికారంలో వుంచడానికి ఎన్నికలు జరపవచ్చు ఇండియాలో అన్ని ప్రాంతాలలో జరిగినట్లే ఇక్కడ కూడా ఎన్నికలు జరుగుతాయి ఇవి ఎంతో త్వరలో జరిగితే అంతే మంచిది

కాంగ్రెసువారులు ప్రజలతో సాన్నిహిత్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి అప్పుడే ఈ అసంతృప్తి తొలగిపోతుంది పరిస్థితిని యథాస్థాయికి తీసికొని రావడానికి వెంటనే ఏమీ చేయాలి

బహిరంగసభ

1వ పేజీ తరువాయి

పైపున స్త్రీలకు పిల్లలకు ప్రత్యేక స్థలము ఏర్పాటు చేయబడెను. మూడు రస్తాలు మధ్యలో కలిగిన ప్రదేశము జనులు కూర్చుండుటకు ప్రత్యేకింపబడెను. శబ్దవిస్తరిణి యంత్రములు అమర్చబడెను మామూలు శబ్దవిస్తరిణి యంత్రములకంటె ఆరు రెట్లుగా శబ్దమును విస్తరించెడి యంత్రములు అమర్చబడెను. విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే యంత్రము ప్రత్యేకంగా ఈ శబ్ద విస్తరిణుల కొరకై సభాస్థల ప్రాంతమున అమర్చబడెను.

మధ్య మధ్య వాన జల్లులు పడుచుండెను. మధ్య మధ్య ఎండకాయుచుండెను. అయినప్పటికి జనులు చాలాముందుగానే సభాస్థలమునకు వచ్చి కూర్చుండిరి. ఆలిండియా రేడియోవారు సభా కార్యక్రమమును రేడియోద్వారా ప్రసారము చేయగల్గుట కొరకు ఎత్తైన వేదిక నిర్మింపబడెను. మరొక ఎత్తైన వేదిక ఫోటోలు తీయువారి కొరకై ఏర్పాటు చేయబడెను

నెహ్రూ ప్రసంగించెడి 18 అడుగుల ఎత్తైన వేదిక తెల్లని గుడ్డలతోను నీలి రంగు గుడ్డతోను అలంకరింపబడెను. ఎదురుగా ఒక ధ్వజస్తంభముమీద జాతీయ త్రివర్ణపతాకము ఎగురుచుండెను.

బ్రహ్మాండమైన యీబహిరంగ సభలో కొంత అల్లరి జరుగవచ్చునని జనులు ముందుగానే అనుమానించుచుండిరి.

బాంబు ప్రయోగములు

పండిత నెహ్రూగారు సభలోనికి వచ్చి వేదికమీదకు ఎక్కగానే ఒక బాంబు ప్రేలెను పెద్ద ధ్వనితో అది ప్రేలెను కాని జనులు విశేషంగా అందువల్ల కంపితులు కాలేదు

సభ మెల్లిగా ఆరంభించబడెను బెంగాలు గవర్నరగు డా॥ కైలాసనాథ కట్జూగారు నెహ్రూగారికి స్వాగతమొసగుచు కొద్దిగా ఉపన్యసించిరి.

అటుపిమ్మట నెహ్రూ పండితుడు హిందూస్తానీలో తన ఉపన్యాసం సాగించెను నిదానంగానే ఉపన్యసించెను కాని, చాలా దృఢంగా మాట్లాడెను. సుమారు ఒకగంట నలభై నిమిషములసేపు మాట్లాడెను

సభ ప్రారంభమైన 45 నిమిషముల అనంతరము జనసమూహములోనుండి కరపత్రములు కొన్ని తూర్పువైపునుండి పైకి ఎగురవేయబడుట సాగెను కొన్ని నినాదములుకూడా చేయబడెను. అటుపిమ్మట చెప్పులు రాళ్ళు ఏకతీరుగా వర్షింపనారంభించెను ఈ ప్రతికూల ప్రదర్శనములు అల్లరులు చేసినవారు 150 మంది వరకు కలరు, వీరు చిన్నచిన్న ముఠాలుగా సభలో విస్తరించి యుండిరి. సభావేదిక మీదనున్న నెహ్రూగాని తదితరులు గాని, యీ రౌడీల అల్లరులను లక్ష్యము చేయలేదు. అయిదునిమిషములైన పిమ్మట సభావేదికవద్దకు పోవలెనని కొందరు రౌడీలు ప్రయత్నించిరి, అయినప్పటికీ నెహ్రూ తన ఉపన్యాసమును సాగించుచునే యుండెను. అల్లరులు జరుగుచున్న వైపుకు జనులు వెనుతిరిగి చూచుచుండిన సందర్భములో మాత్రము నెహ్రూ నిదానంగా మాట్లాడుచు "అయిదుమందిగాని 10 మందిగాని ఏమీ చేయజాలరనే"ను. పుల్లిపోయిన కోడిగుడ్డు ఒకటి ఆ సమయంలోనే విసరివేయబడెను. వేదికకు క్రింద కూర్చుండిన ఒక కాంగ్రెసు వాదికి ఆ కోడిగుడ్డు తగిలెను. యీ రీతిగా ప్రతికూల ప్రదర్శనములు చేయుచున్నవారిని పట్టుకొనుటకై పోలీసులు వెంటనే ఆ ప్రాంతమునకు వెళ్లిరి. కాని ఆ పోలీసు భటులను పోవద్దని నెహ్రూ నివారించెను, ప్రజలే తమ బందోబస్తును తాము చేసికోగలరని నెహ్రూ తన అభిప్రాయం వెల్లడించెను అల్లరిచేయుటకు వచ్చినవారు సభ ముగియువరకు అదటనే యుండిరి సభాభంగమునకు తూర్పువైపున గారింగ్ రోడ్డు వైపున యీ గుండెగీండ్లు ఎక్కువగా చేరియుండిరి మైదానం మధ్యలోనే కూర్చుండియుండిన జనులకు మాత్రము తూర్పుకొసను జరుగుచుండిన అల్లరుల సంగతి బాగా తెలియదు. ప్రతికూల ప్రదర్శనాలు చేయుచుండిన వారిని చెదరగొట్టుటకుగాను ఒక పోలీసుసార్జెంటు నాలుగుసార్లు తన తుపాకిని గాలిలోకి పేల్చెను.

నెహ్రూ ఉపన్యసించిన సభాభంగము నందు బ్రహ్మాండమైన పోలీసు బందోబస్తు చేయబడెను. ముఖ్యమైన పెద్ద పోలీసు ఆఫీసరులందరును హాజరైరి. సాయుధులైన భటులు సభావేదిక చుట్టును కాపలాయుండిరి ప్రతికూల ప్రదర్శనాలు అల్లరులను చేసినవారిని వెంటాడుటకు గుర్రాలపై కెక్కిన భటులుండిరి. స్కౌటులు, వాలంటీర్లు సభకు ఆహ్వానింపబడినవారికి రాకపోకల సౌకర్యములు చేయుచుండిరి ఫైగు ఇంజనులు హాజరై యుండెను గాయపడినవారిని తీసికొని పోవుటకు అంబ్యులెన్సుకార్లు సిద్ధంగా ఉంచబడెను. గాయపడినవారిని వీలు వెంటనే డోలీలమీద తీసికొనిపోయి ప్రథమ చికిత్సలుచేసిరి. తీవ్రముగా గాయపడినవారిని ఆస్పత్రికి చేర్చిరి. ఇవన్నీ క్యాంపు ఆస్పత్రిలో విచారించగా గాయపడినవారి మొత్తము 15 అని లెక్కతేలినది

సభ ముగిసిన పిమ్మట తిరిగిపోవుచున్న జనులు ఎక్కి వచ్చిన ట్రాము బండ్లకు రుండగీడులు నిప్పంటించిరి. ఈ సందర్భములో చాలామందిని అరెస్టు చేసిరి.

కలకత్తా పౌరులకు నెహ్రూ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

సింగి సెంటనే నెహ్రూ పన్నెండు గుండ్ల ఎత్తుగల వేదికపైకి ఉల్లి ఎక్కి, వల్లి పోయిన ప్రజలకు పోలీసు అధికారి మరణవార్త ఎరిగించారు

నెహ్రూ ఉపన్యాసం

నెహ్రూ తన ఉపన్యాసంలో మాట్లాడుతూ ఆరు మాసాలక్రితం తాను ఈ ప్రదేశంలోనే ఉపన్యసించానని, తాను పైననూ బెంగాలు ప్రజలపైననూ, అభిమానం ఉన్నదని, దేశచరిత్రలో కలకత్తా, బెంగాలు గొప్ప పాత్రి నిర్వహించినవని, ఇక్కడి సంఘటనలు యావద్భారతదేశ ప్రాముఖ్యం కలవని అన్నారు ఈ ఆరుమాసాలలోనూ ఇక్కడ చాలాహింసాకాండ జరిగింది శాసనధిక్కరణ, దోపిడీ, బాంబుల ప్రయోగమూ, ద్రావకపుబుడ్లప్రయోగమూ జరిగింది అనేకసార్లు పోలీసులు కాల్పులుచేశారు ఇందులో స్త్రీలు కూడా మరణించారు "నేను కలకత్తావచ్చినది ఇక్కడిపరిస్థితిగమనించి సరిదిద్దడానికిగాని ప్రభుత్వాన్ని, వారిచర్యలనూ సమర్థించడానికికాదు" అన్నారు నెహ్రూ

బెంగాలు అనేకసమస్యలు గలది. విభిజవల్ల ఇవి తీవ్రమైనవి అసంఖ్యాకులైన కొందరికులు రాష్ట్రం ప్రవేశించారు నిరుద్యోగ సమస్యకూడా తీవ్రంగా ఉన్నది గాష్ట్రప్రజలు నిరాశాయుతులై, అసంతృప్తులై ఉన్నారు ఇందులో వింతలేదు. కాని తమను ఎదుర్కొనేసమస్యలపట్ల ప్రజలవైఖరి వింతగా ఉన్నది. యువకులలో కొన్నివర్గాలవారి వైఖరి శోచనీయంగా ఉన్నది. రేపు వీరే పరిపాలించవలసి ఉన్నారు.

దీనికిగాను వీరెట్టి శిక్షణ పొందుతున్నారని ప్రశ్న.

దేశచరిత్రలో వ్యక్తులు ప్రధానంకాదు. ప్రజల జాతీయ, క్షేమమూ భద్రతా ప్రధానమైనవి పరిపాలన సాగిస్తున్నవారు అప్పుడప్పుడూ తప్పులు చేసి ఉండవచ్చు,వారిలో లోపాలుండవచ్చు స్వాతంత్ర్యం వచ్చినాక అనేక విషమ సమస్యల నెదుర్కొన్నమాట మరువరాదు అనేక లక్షల శరణార్థులకు నిలువనీడ కల్పించవలసివచ్చింది ఒకే సంవత్సరంలో కాశ్మీరు హైదరాబాదు సమస్యలను ఎదుర్కొనవలసివచ్చింది ప్రభుత్వం ఈ సమస్యలను ఎదుర్కొన్నదిగాని వెదిరి పారిపోలేదు. ఈ సమస్యలను పరిష్కరించడానికి తమకు గల సర్వశక్తులూ వినియోగించారన్నారు నెహ్రూ

ఇటీవల దక్షిణ కలకత్తా ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి ఓటమి గురించి మాట్లాడుతూ నెహ్రూ, ఎన్నికలలో గెలుపూ ఓటమీ ఉంటుందనీ, దీని కొరకు తాను కలకత్తా రాలేదనీ, ఇది అంత ప్రాముఖ్యం గల విషయం కాదనీ అన్నారు బెంగాలులో ప్రజలు అసంతృప్తులైఉన్నట్లు తనకు వార్తలువచ్చినవనీ, లడఖ్ వెళ్లవలసినపని కలగకపోయినట్లయితే తాను ఇంకాముందుగానే కలకత్తా వచ్చిఉండవలసిందనీ ఆయన చెప్పారు

తనే నిక్కడఉన్న మూడురోజులనూ అనేకమందితోమాట్లాడి రాష్ట్రసమస్యలు అవగాహన చేసుకొన్నాను. వీటిని పరిష్కరించవలసి ఉన్నది ఇక్కడిపరిస్థితిని గురించి ఢిల్లీలోని నా అనచరులకు చెప్పి, వారి అభిప్రాయాలు బెంగాలుప్రజలకు తెలియజేస్తాను. అయితే ఈ సమస్యలను నివారకు పరిష్కరించవలసినది బెంగాలీ ప్రజలే మేము పరిష్కారానికి తోడ్పడుతాము మాత్రమే ఇవ్వగలము" అన్నారు నెహ్రూ

కాంగ్రెసువారు, కాంగ్రెసేతరులూ, పౌరులూ, విద్యార్థులూ, స్త్రీలూ, శరణార్థులూ నెహ్రూతో మాట్లాడారు ఆయనకు అదివరకు తెలిసినవిషయాలు కాక ఇతర విషయాలుకూడా ఇప్పుడు తెలియవచ్చినవి.

ఈ మూడురోజులకాలంలోనూ ప్రభుత్వం మీదా, కాంగ్రెసుసంస్థమీదా నెహ్రూవద్ద అనేకఫిర్యాదులు చేయబడెను బెంగాలు కాంగ్రెసులో అనేకచీలికలు ఏర్పడి పదవికొరకు గుద్దులాటలు జరుగుతున్నవి ప్రజలకు సేవ చేసే, ఆపత్కాలంలో ప్రజలకు అండగానిలబడే, ప్రజల స్వాతంత్ర్యం కొరకూ తిండి కొరకూ పోరి కాంగ్రెసు సంస్థ ఉన్నతిని తెచ్చింది. కాంగ్రెసు ప్రజా సేవమానినాడు నిర్మూలమై పోతుంది ప్రజలకు దాయందు విశ్వాసం నశిస్తుంది. గతం మీద ఆధారపడి ఏ సంస్థా నిలవలేదు. ప్రజల ప్రత్యక్ష దైనిక సమస్యలూ కష్టాలూ పరిష్కరించాలి. కాంగ్రెసువారులు ప్రజలకడమైతే కాంగ్రెసు ప్రభుత్వాలు పనిచేయలేవు

"అవినీతిని గురించి ఫిర్యాదులున్నవి దేశంలో అవినీతి ప్రబలి ఉండడం నేనెరుగుదును. అధికారులలోనే కాక సంఘంలోకూడా అవినీతి ఉన్నది ఇదియుద్ధఫలితం. స్వాతంత్ర్య సమరవీరులు జైళ్లలో ఉన్న తరుణంలో దొంగ వ్యాపారస్థులూ ఆశాపాతకులూ మానవరక్తతో ధనరాసులు పేర్చారు, అనేక లక్షలమంది ఆకలికి చచ్చారు క్షామంవల్ల కలకత్తా వీధులలో స్త్రీలూ, పురుషులూ, పిల్లలూ దారుణంగా చచ్చిపోతుంటే వీరి హృదయాలు చలించలేదు. కైలాసంచి విడుదల కాగానే నేను ఈ దొంగ వ్యాపారస్థుల నందరినీ బహిరంగంగా ఉరితీయాలన్నాను. ఈమాట నేను మరవలేదు సంఘంలో అవినీతిని రూపుమాపాలని నా ప్రభుత్వం తీర్మానించి ఉన్నది" అన్నారు నెహ్రూ.

అవినీతి, పక్షపాతమూ, దొంగవ్యాపారమూ, లాభాల దోపిడీ అంతం చేయడానికి ప్రజలు ప్రభుత్వంతోబాటు కలిసి పని చేయాలని నెహ్రూ చెప్పారు.

కలకత్తాలో ఇటీవల జరిగిన అల్లరులనూ, పోలీసు కాల్పులనూ గురించి మాట్లాడుతూ నెహ్రూ, ఇట్టి సంఘటనలు జరగడమూ, పోలీసు కాల్పుల ఫలితంగా స్త్రీలు సహితం ప్రాణాలు కోల్పోవడమూ శోచనీయమనీ, పోలీసు కాల్పులెంతగర్హ్యమైనవో వాటికి కారణభూతమైన పరిస్థితులు కూడా అంత గర్హ్యమైనవేనని, సంఘ విరోధుల నుంచి సంఘాన్ని కాపాడి శాంతిని సంరక్షించడం తప్పని సరి అనీ అన్నారు.

బెంగాలులోని కమ్యూనిస్టు పార్టీని గురించి చెబుతూ నెహ్రూ, కమ్యూనిస్టులు బాంబులతోనూ, ద్రావకపు బుడ్లతోనూ అరాచకం కల్పించ నిర్ణయించారనీ, ఇంత పెద్ద పట్టణంలో కొద్ది మంది ఈ కార్యక్రమం ఎట్లా కొనసాగించాగలుగుతున్నదీ తనకు బోధపడలేదనీ, ప్రజలు వీరినెందుకు సహిస్తున్నారనీ, కొద్దిమంది కుర్రవాళ్లువచ్చి ప్రజలను ట్రాములలోనుంచీ, బస్సులలోనుంచీ దిగమని అడిగి వాటిని దగ్ధంచేస్తుంటే ప్రజలు వారిమాటవింటూ, వారినెందుకు బలపరుస్తున్నారనీ అడిగారు. ఇటువంటి పరిస్థితిలో ప్రజలు కలకత్తాలో నివసించలేరనీ- ఎక్కడిపనులక్కడ నిలచిపోయి పౌరజీవితం స్తంభించిపోతుందనీ, దాదాపు గాంధ్రు కలకత్తాను వశపరచుకొని ఒక గొప్పసిద్ధాంతం పేరిట, గొప్పగాశ్వనించే నినాదాలతో దోపిడి సాగిస్తారనీ, శాంతియుతులైనవారులు వారి వాతపడతారనీ అనీతికన్నకూడా ఇది భయంకరమైనదనీ, కలకత్తాప్రజలు కలిసి కట్టుగా ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవాలనీ, ఉదాసీనత వహించరాదనీ, పోలీసులూ సైనికులూ ఈ ఉపద్రవాన్ని తొలగించలేరనీ, శాంతి భద్రతలు కాపాడలేరనీ నెహ్రూ అన్నారు

భారతీయకమ్యూనిస్టులు కమ్యూనిస్టు సిద్ధాంతాలకు శత్రువులు భారత కమ్యూనిస్టులు సాగించే దోపిడీ, దహనాలూ, ప్రజలలో భీతి పుట్టించడమూ కమ్యూనిస్టు వ్యవస్థ నెలకొల్పడానికి సాధనాలుకావు కమ్యూనిస్టుపార్టీ వారి ప్రస్తుత విధానం సాగనిచ్చినట్లయితే దేశం తగులబడిపోతుంది కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మీద ప్రజలకు న్యాయమైన ఆక్షేపణలే ఉండవచ్చు కాని వారు గూండా పద్ధతుల ద్వారా దేశం యొక్క భవితవ్యాన్ని నిర్ణయించడానికి అనుమతించరాదు.

బాంబులూ, ద్రావకపు బుడ్లూ, దోపిడీ, దహనాలూ రాజకీయ సాధనాలుగా ఉండరాదు అవ్యక్తుల చేతిలో పడితే రాజకీయాలే నశించి పోతవని నెహ్రూ అన్నారు.

"గడచిన 30 ఏళ్ళపాటూ మనం ప్రబల శత్రువుతో కఠినమైన పోరు సాగించాం ఆది తీవ్రమైన యుద్ధం అయితే ఆ ఉద్యమాన్ని గాంధీమహాత్ముడు నడిపించాడు. ఆయన దేశానికి ఉదాత్తమైన సందేశం ఇచ్చాడు. స్వాతంత్ర్య సమరాన్ని ఆదే నడిపింది గాంధీజీ నడిపించిన స్వాతంత్ర్య సమరం ఇతర దేశాలు మన్ననలు కూడా అందుకొన్నది ఒక కొత్తవిధానం అమలులోకివచ్చింది అదే అహింసా సందేశం స్వాతంత్ర్యంవచ్చిన అనంతరం మనం మన ఆంతరంగికసమస్యలను హింసతో పరిష్కరించుకోరాదు మనంఇప్పుడు బాంబులతోనూ ద్రావకపుబుడ్లతోనూ ఎందుకు పోరాడాలి?" అని నెహ్రూ ప్రశ్నించారు ప్రజలు గాంధీజీసందేశం విస్మరించరాదనీ, రాజకీయవ్యత్యాసాలు తుపాకులతోనూ, లాఠీలతోనూ పరిష్కారం కాజాలవనీ, అందువల్ల తుపాకులకూ, లాఠీలకూ పెత్తనంవస్తుందనీ, అది ప్రజాస్వామికపద్ధతి కాదనీ నెహ్రూ చెప్పారు.

"తమ గురే గొప్పదనీ, హింసావిధానంతో ఇప్పటిప్రభుత్వాన్ని పడగొట్టగలమని కమ్యూనిస్టులు భావించినట్లయితే వారు చాలా పొరబడతారు. ఇట్టిచర్యలు సాగినట్లయితే మిలిటరిపరిపాలన తప్పనిసరి అవుతుంది. దానివల్ల ఫాసిజమూ, నాజీజమూ, హిట్లరిజమూ తలఎత్తుతవి. జర్మనీలో ఈవిధంగానే సోమలు, డెమాక్రాట్లులకూ, కమ్యూనిస్టులకూ సంఘర్షణ జరిగింది దానిఫలితంగా నాజిజము బలపడింది," అన్నారు నెహ్రూ.

"నేడు బెంగాలులో నిరుద్యోగం ఉన్నది అనేక వేలమందికి ఉద్యోగాలు కావాలి. వారి గతి ఇమిటి? వారికి ప్రభుత్వం ఉద్యోగాలివ్వలేదు అన్ని ఖాళీలు లేవు. అయినప్పుడు గత్యంతర మేమిటి? వీరిని ఉత్పత్తికి నియోగించాలి కొత్త పదుపాయాలు కల్పించాలి. కొత్త ఫాక్టరీలు ఆరంభించి పనులు సృష్టించాలి. అయితే బెంగాలు పరిస్థితి దానికి అనుకూలంగా ఉన్నదా?

"ప్రజల జీవిత ప్రమాణం హెచ్చాలంటే ఉత్పత్తి హెచ్చాలి. అప్పుడే సంపద వృద్ధిచెందుతుంది దేశీయ సంపద వృద్ధి చెందటమంటే ప్రజల సంపదవృద్ధి చెందడమన్నమాట. ఈ విధంగా జీవన ప్రమాణం హెచ్చుతుంది. నిరుద్యోగం తొలగించి, జీవన ప్రమాణం హెచ్చించాలంటే దేశంలో పరిశ్రమలూ, ఉత్పత్తీ పెరగాలి ఇది సమ్మతి నాదాలతో సాధ్యంకాదు. సమ్మతి నాదాలలో అయోమయం హెచ్చించి,ఉత్పత్తితగ్గించి, పరిస్థితి భ్రష్టంచేసి, జాతీయ వికాసానికి భంగం కలిగిస్తవి. దీనివల్ల ప్రజల పరిస్థితి మరింత క్షీణించి కష్టాలు జాస్తిఅవుతవి. ఆకారణం చేతనే భారత కమ్యూనిస్టులు ఉత్పత్తికి విఘ్నాలు కల్పించి, దేశంలో అశాంతి రేపనిశ్చయించారు. ప్రజలకష్టాలు హెచ్చితే అసంతృప్తి ప్రబలుతుందని వారి భావం. అయోమయమూ, నిరాశా చెలరేగుతవి దీని మాలంగా పోలీసులు తుపాకులు ప్రయోగించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆ అసంతృప్తిని పురస్కరించుకొని కమ్యూనిస్టులు బలపడవచ్చు చాలామంది తమ వర్గంలో చేరిపోతారు. విప్లవమనేది మరింత చురుకుగా సాగుతుంది. వారి కార్యకలాపాలు విస్తరిస్తవి. వారు అశాంతిని నమ్ముకొని దానికి తగిన పరిస్థితులు కల్పించ నిశ్చయించారు. ఈ ప్రమాదం గురించి ప్రజలు జాగరూకులై ఉండాలి. దేశశత్రువులు జాగరూకులై ఉన్నారు. కాశ్మీరు సమస్య ఇంకా పరిష్కారం కాలేదు ఈ తరుణంలో అంతరంగిక అశాంతి ఏర్పడడం శత్రువులకు ఉత్సాహకర మవుతుంది. మీయిష్టం వచ్చిన రాజకీయాలు అవలంబించండి అంతరంగిక అశాంతి మాత్రం కలిగించకండి. దానివల్ల దేశాన్ని శత్రువుల వాతచేసినవారౌతారు, అని నెహ్రూ వివరించారు

బీహారులోని బెంగాలీ భాషా ప్రాంతాలను పశ్చిమ బెంగాలు రాష్ట్రంలో కలపడం గురించి నెహ్రూ ఇలా చెప్పారు

"భాషా రాష్ట్రాల సమస్యా, రాష్ట్ర సరిహద్దుల పునర్విభజనమూ చాలా కాలంగా పరిష్కారం కోరుతున్నది ఇది సవ్యమైన కోరికే. పరిపాలనా సౌకర్యాలకొరకు విదేశీయులుఇప్పటి రాష్ట్రాల సరి

నర్సు హార్వేస్ మిక్శ్చర్ వల్ల
బిడ్డలకు నిద్రపట్టి
అలసిన తల్లులకు సేదదీరును

వాడి పరీక్షింపబడిన యీ చికిత్స 70 ఏండ్ల పైగా నుండి బ్రిటిష్ బిడ్డతల్లులచే సమర్థింపబడుచున్నది. నర్సు హార్వేస్ మిక్శ్చర్ బిడ్డలోని అడ్డములను సమపరచును. కడుపు ప్రేగుల జబ్బులను తొలగించును. ఈ విధంగా వారికి హాయిగా నిద్రపట్టించి ఆరోగ్యమును పెంపొందించును. నర్సుహార్వేస్ నిరపాయమైనది. పుట్టినప్పటినుండి బిడ్డలకు వాడవచ్చును.

బిడ్డల ఉత్తమమైన మిత్రమగు—నర్సుహార్వేస్ మిక్శ్చర్ కొరకు మీ మందుల దుకాణములో అడగండి.

సోల్ ప్రొప్రయిటర్లు ఓ. స్ట్రూట్ అండ్ కంపెనీ, లిమిటెడ్, ఇంగ్లండ్ దొరకుచోటు

దాదా అండ్ కంపెనీ,
86 సైదాపేట నాయకపేట్ .ఏ టి మదరాసు

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.
(స్థాపితము 1908)

మనతవహించిన, గయక్వార్ మహారాజావారి ఆదరణాక్రిందను, తోడ్పాటుక్రిందను బరోడాలో స్థాపించబడినది సభ్యులబాధ్యత పరిమితము

అనుమతిపొందిన మూలధనం	రు 2.40 00 000
చెల్లించబడిన మూలధనము	రు 1.00.00 000
తీరిచేసి, వందపేసిన మూలధనం	రు 2 00.00 000
రిజర్వు నిధి	రు 1.05.00.000

హెడ్ ఆఫీసు: బరోడా

మద్రాసు బ్రాంచి: 8, ఎల్లబాలుచెట్టివీధి, జి.టి. ఫోన్.2675.

కోయంబత్తూరు బ్రాంచి: 55, పెద్ద బజారు వీధి, ఫోన్ 280

భారతదేశమున అన్ని కేంద్రములలో, బ్రాంచీలు, ఏజెన్సీలు ఉన్నవి

అన్నిరకముల దేశీయ-విదేశీయ బ్యాంకింగువ్యాపారంచేయబడును. అంగీకరింపబడిన కాతాదార్లకు వడ్డీలు, డాలర్ క్రెడిట్లు యేర్పాటుచేయబడును. విదేశ బిల్లుల వ్యాపారము చేయబడును. ఇండోడు, మో, ప్రదేశాలమీద వ్రాత్లులకుఇచర వ్యాపారములకు సౌకర్యములు ఈ బ్యాంకువారు ఏర్పాటు చేసియున్నారు

కల్లూరి గోపాలరావు, మద్రాసు బ్రాంచి మేనేజరు. డబ్ల్యు. జి. గ్రౌండ్ వాటర్, జనరల్ మేనేజరు.



సౌలభ్యానికీ, తేలికగా పనిచేయటానికి
కూపర్ మగ్గములు

వాడండి. హై డ్యూటీ మిహానైట్ మెటల్‌తో తయారు చేయబడినవి.
52" & 56" మగ్గములు,
త్వరలో డెలివరీకి దొరకును
వివరములకు
COOPER ENGINEERING Ltd,
Satara Road, (M S M Ry)

లభింపగల ఉత్తమమైన దానినే వాడండి. మా పేర్గొందిన
చేతి మార్కు తలవెంట్రుకల రంగు
అడగండి, వెంటనే అమోఘముగా పనిచేయును. రంగు చాలకాలము నిలచును

H. B. & CO.
★ CALCUTTA ★

జామా ఆయిల్
అన్ని విధములైన నొప్పులకు అద్భుత నివారిణి

అనేకములైన నకలు తైలములు మార్కెటులోనికి వచ్చియున్న కారణమున మా తైలమునకు యిప్పుడు పేరుతో సహ తయారు చేయబడిన ప్రత్యేక సీసాలను ఉపయోగిస్తున్నాము

అసలైన జామాతైలమున్న సీసాలమీద "జామాతైలము"అను పేరు అక్షరములలో 'ఎంబోస్' చేయబడ్డది.

మీ మందుల పాపులలో నుంచి ఒకసీసా తీసికొనండి.



అమర్‌చంద్ శోభాచంద్
కమిస్టులు, డ్రగ్గిస్టులు,
95 వైనియప్పనాయక్కన్ వీధి.
మదరాసు 3.



పండితారాధ్య చరిత్ర

పాల్కురికి సోమనాథ కవి రచించిన ఉత్తమ ద్విపదకావ్యము. డాక్టరు చెఱుకూరి నారాయణరావుగారిచే పరిష్కరింపబడినది. దీక్ష, పురాతన, వాద మహిమ, పర్వతములను అయిదు ప్రకరణములును ఒకే సంపుటమున గలవు ఇంత విద్దుష్టముగ తత్గ్రంథము ఇదివర కెవ్వరును ప్రచురించియుండలేదు నారాయణరావుగారు రచించిన అమూల్యమైన పీఠికగూడ కలదు వెల రు. 5/- (ప్యాకింగు. పోస్టేజి రు. 1-4-0)

ఆంధ్రగ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు.

బాపట్లతాలూకాలో ప్రధానమంత్రి పర్యటన

అనేక సంస్థలకు ప్రారంభోత్సవం

తెనాలి, జులై 11 మదరాసుప్రధాన మంత్రి గౌ॥ శ్రీ కుమారస్వామిరాజా స్థానిక స్వపరిపాలనామాత్యులు గౌ॥ శ్రీ కల్లూరి చంద్రమౌళిగార్లు యీనెల 7 వ తేదీన బాపట్లకు వచ్చిరి. రైల్వేస్టేషన్ వద్ద గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య జిల్లా కలెక్టరు ప్రభాకరరావు నాయుడు, మంతెన వెంకటరాజు, ఎం. ఎల్. ఏ. వెలువోలు సీతారామయ్య స్థానిక కాంగ్రెసు ప్రముఖులు మంత్రిద్వయానికి ఘనమైన స్వాగతమిచ్చిరి. ఆ రైలులోనే చెన్నరాష్ట్రకోఆపరేటివు రిజిస్ట్రారు శ్రీ కె.సి. రయాన్ గారుకూడా వచ్చిరి. స్థానిక ప్రభుత్వోద్యోగులు జిల్లాపోలీసు సూపర్నెంటెంటు డిప్యూటి సూపర్నెంటెంటు మొదలగు వారు వచ్చారు. మంత్రులకు బాపట్లపట్టణ కాంగ్రెసువారు రహదారి బంగళాలో అల్పాహారవిందు చేశారు. బాపట్ల పంచాయితీని మునిసిపాలిటీగా మార్చాలని, బాపట్లలో బోర్డు హైస్కూలుకు భవనాలు నిర్మించాలని బాపట్లకు విద్యుచ్ఛక్తి పథకాలు చేయించాలని రాజకీయ బాధితులకు రొంపేరు ప్రాజెక్టులో భూములను వెంటనే మంజూరు చేయించాలని కోరిరి. పంచాయతీబోర్డువారు ఒక మెమోరాండమును మంత్రులకు సమర్పించారు దానిలో బాపట్లకు మంచినీటి పథకం, బాపట్ల రైల్వేస్టేషన్‌వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మించాలనికోరారు పిమ్మట మంత్రి ద్వయం తాలూకాలో సంచారము చేయుటకు వెళ్లిరి. వారివెంట మద్ది సుదర్శనం ఎం. ఎల్. సి అన్నాప్రగడ కామేశ్వరరావు మేదూరి నాగేశ్వరరావు మంతెన వెంకటరాజు మొదలగు ఎం. ఎల్. ఏలు స్థానికాధికారులుకూడా వెళ్లిరి.

కర్లపాలెంలో సభ

ప్రథమంలో కర్లపాలెంవద్ద ఆగిరి. అచ్చట ప్రత్యేకంగా వేయబడిన పందిరిలో మంత్రిద్వయానికి పురవాసులు ఘనమైన స్వాగతమిచ్చారు. పరిసరగ్రామాలు చింతాయపాలెం. నల్లమోతువారిపాలెం, పంచాయతిబోర్డుల తరఫున శ్రీ కనుమూరి వెంకటరాజుగారు స్వాగతపత్రములు సమర్పించారు.

పిట్టలవానిపాలెం

పిమ్మట మంత్రిద్వయం పిట్టలవానిపాలెం వెళ్లారు. అనేకమంది వందలకొలది ప్రజలు మంత్రిద్వయానికి ఘనమైన స్వాగతమిచ్చారు. గ్రామవైద్యశాలను స్థానిక పరిపాలన శాఖామాత్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ప్రారంభోత్సవంచేశారు సదరు వైద్యశాలలో వక భవనం కట్టించుటకు శ్రీ మంతెన సుబ్బరాజుగారు వాగ్దానము చేశారు. శ్రీ పి. యస్. కుమారస్వామిరాజాగారు ప్రసూతిచికిత్సా కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. స్థానిక క్షత్రియుల ఉన్నతిపాఠశాల విద్యార్థుల ప్రభాకరవసతిగృహానికిగూడ ప్రారంభోత్సవముచేసిరి. అచ్చట బహిరంగ సభ జరిగినది. మంత్రిద్వయానికి ప్రతి గ్రామపంచాయతి బోర్డుల తరఫున సన్మానపత్రాలు సమర్పించారు. ప్రధానమంత్రిగారు సమాధానమొసంగుచూ, ప్రజలు మంత్రులను పొగడటంలో గాకుండా మంత్రుల కార్యక్రమాలను ఆచరణలో పెట్టి చూపించాలని మద్యనిషేధంవలన ఏర్పడిన డబ్బు కొరతను పూర్తిచేయుటకు అనేక విధాల ప్రయత్నించుచున్నారని ప్రభుత్వానికి ఏ వర్గంమీద కోపంలేదని కొత్త పన్నులు వేయడం లోటును భర్తీచేయడంకోసమేనని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలు తగిన సహాయం చేయాలని, బంజరుభూములను ప్రజలు సాగులోకి తెచ్చి ఆహారకొరతను తీసివెయ్యాలని, అట్టివారికి ప్రభుత్వం బహుమతుల నివ్వగలదని చెప్పుచూ కమ్యూనిస్టువారు కేవలం నినాదములుచేయుటే గాని ప్రజల కుపకరించు కార్యవిధానము వారి వద్ద లేదని ప్రజలను వూరక రెచ్చగొట్టడమే వారి కార్యక్రమమనీ, అన్నారు తరువాత గౌ॥ చంద్రమౌళిగారు మాట్లాడిన పిదప వెంకటరాజుగారు మాట్లాడుచూ బాపట్ల తాలూకాలో వెనుకబడియున్న ప్రదేశాలను ప్రభుత్వంవారు రోడ్ల సౌకర్యము బ్రిడ్జులువేసి సర్వవిధాలా వున్నతి స్థితికి తీసుకవచ్చారని అన్నారు. తరువాత ప్రధానమంత్రిగారు పెద లింగాల్వ వైఫన్ కు ప్రారంభోత్సవం చేశారు [illegible] పెద పలి స్కీమును కొలదిగా [illegible] రూపం దాల్చుటకు [illegible] ఇంజనీయరు శ్రీ వి. వ [illegible] అభినందించారు. తరు[illegible] మంత్రిద్వయం సపరివారంగా మంతెనవారి [illegible] భోట్లపాలెం, రోడుపై నిర్మింపబడిన రెండు వంతెనలకు ప్రారంభోత్సవం చేశారు. మధ్యాహ్నం భోజనానంతరం మంత్రిద్వయం తెనాలి తాలూకా మోపర్రు గ్రామం వెళ్లారు.

గుంటూరు జిల్లా కాంగ్రెసు అవిధేయత

జిల్లా సంఘాధ్యక్షులు ఆలపాటి వెంకటరామయ్యగారి విమర్శ

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుపట్ల గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యవర్గం అవిధేయత చూపుచున్నదని, ఆ విషయం చర్చించుటకు కాంగ్రెసువారుల సమావేశం జరుగుతుందనీ 12 వ తేదీ ఆంధ్రపత్రికలో శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు చేసిన ప్రకటనను పురస్కరించుకొని, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు ఇల్లా విమర్శిస్తున్నారు.

"జిల్లాబోర్డు సభ్యుల నిర్ణయ విషయమై రాష్ట్ర కాంగ్రెసు అనుసరిస్తున్న క్రొత్త పంథా సక్రమంగా లేదనీ; అశ్రీయమనీ మేము అ. భా. కాంగ్రెసు వారికి ఫిర్యాదుచేసినాము. అది తేలేవరకూ కాలము పాడిగించవలసిందని కోరినాము. ఇది అక్షోల్లంఘనమా?

కమ్యూనిస్టుహుంకారాల సెదుర్కొనుటకు కూడ చర్చ జరుగునని లక్ష్మీ నారాయణగారి ప్రకటనలో నున్నది. కమ్యూనిస్టులను కాంగ్రెసువారని మేమెవ్వరికీ సర్టిఫికెట్ ఇవ్వలేదు. లక్ష్మీ నారాయణగారి నాయకత్వాన, వారి అనుచర బృందము, తమకు వ్యతిరేకులైన కాంగ్రెసువారిని కమ్యూనిస్టులుగాను, అనుకూలురైన కమ్యూనిస్టులను కాంగ్రెసువారిగను నిర్ణయించినట్లు అనేక దృష్టాంతములున్నవి.

శేషనింగుపై చర్చ ప్రకటనలో మూడవ విషయము. జిల్లా ప్రతినిధులందరూ వద్దని కోరినా, భారత ప్రభుత్వాజ్ఞప్రకారం శేషనింగు అమలు జరుగుచున్నది ఇక మాపై ప్రత్యేకముగా నిందలు మోపుట ఎందుకో తెలియుటలేదు.

ఈ సమావేశము నేర్పరచు అధికారము శ్రీ లక్ష్మీనారాయణగారి కెవరిచ్చిరి? రాష్ట్రసంఘము వారియెడ అవిధేయత చూపినచో వారు మాకే నోటీసు లిచ్చియుండవలసినది. మధ్య వీరి కెందుకు? జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికలో వారిమురా ఓడినప్పటినుండీ వారి ప్రవర్తన, ప్రకటనలు ఇట్లే యున్నవి. వీరి ప్రకటనలను చూచి ప్రజలు మోసపోవద్దని ప్రార్థన."

గుంటూరుజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి

పాలకవర్గానికి రద్దునోటీసు

తెనాలి, జులై 11 తెనాలిలోని గుంటూరుజిల్లా కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకుయొక్క పాలకవర్గం సదరు బ్యాంకుకు సంబంధించిన కార్యక్రమం సరిగా నడుపక కోర్టులలో దావాలు వగైరాలు జరుపుకుంటున్న కారణాన పాలకవర్గాన్ని ఎందుకు రద్దుచేయరాదో తగిన సమాధానము ఈనెల 15 వ తేదీలోగా తెలుపవలసినదిగా ప్రభుత్వంవారు సదరు పాలకవర్గ సభ్యులకు డైరెక్టర్లకు నోటీసులను అందజేసిరి.

తెనాలితాలూకా హైస్కూలు పూర్వవిద్యార్థిసంఘవార్షికోత్సవం

నిన్నటిదినం తెనాలి హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవం మాజీ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ రావి సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగినది

గాంధీ మార్కెట్ చిల్లరవర్తక సంఘ సమావేశం

తెనాలి హైస్కూలు ఆవరణలో నిన్నటిదినం గాంధీ మార్కెట్ చిల్లర వర్తకులందరూ సమావేశమైరి. జనాబ్ అల్లాబక్షుగారు అధ్యక్షతవహించిరి. వర్తకులందరూ వర్గ, మత వివక్షత లేకుండా సంఘాభివృద్ధి పాటుబడాలని ఒక తీర్మానం చేయబడెను. సంఘాధ్యక్షులుగా తళ్ల రాఘవయ్యగారు, దాసరి చంద్రయ్యగారు గౌరవాధ్యక్షులుగాను, సయ్యద్ అతీరుద్దీన్ సాహెబుగారు కార్యదర్శిగాను ఎన్నుకొనిరి. స్వ వి

మోపర్రు గ్రామం

తెనాలి తాలూకాలోని మోపర్రు [illegible] మంత్రిద్వయానికి [illegible] సత్కారసభ [illegible] ఏర్పరచి [illegible] పరిసరాలకి పురవాసులు [illegible] చేశారు విందు అనంతరం పంచాయతిబోర్డు తరఫున పురజనుల తరఫున ప్రధాన మంత్రిగారికి స్వాగతపత్రములు సమర్పింపబడినవి. అచ్చటి బండిమంత్రులు సపరివారంగా గుంటూరు వెళ్ళారు.

హిందూపురం ఫిర్కా అభివృద్ధి మహాసభ

మంత్రి బి. పరమేశ్వరన్‌గారి సంతృప్తి ప్రకటన

హిందూపూర్, జులై 12.— మదరాసు ప్రభుత్వపు ఫిర్కా అభివృద్ధి శాఖ, హరిజనాభివృద్ధి శాఖ మంత్రిగారు గౌ॥ శ్రీ బి. పరమేశ్వరన్ గారు నిన్నటిరోజు ఉదయం హిందూపురము విచ్చేసిరి రైల్వేస్టేషనువద్ద మంత్రిగారికి శ్రీ కల్లూరు సుబ్బారావు, బి అంజినప్ప (జిల్లా హరిజన సంఘపు అధ్యక్షులు) పట్టణ కాంగ్రెసు సంఘమువారు, జిల్లా కలెక్టరు మొదలగువారు అఖండ స్వాగత మొసగిరి. హరిజన వాలంటీర్లు మంత్రిగారికి సైనిక వందన మొనర్చిరి. విశ్రాంతి తర్వాత మంత్రిగారు ఫిర్కాలోని గ్రామాల అభివృద్ధిని చూచు నిమిత్తమై మధ్యాహ్నము 2 గం॥ బయలుదేరిరి

తమ పర్యటనంలో మంత్రిగారు సుబ్బిరెడ్డిపల్లె, లేపాక్షి, కల్లూరు, చేలిన హళ్లి, కరికెర, దేవూరు, సంతేబిదనూరు మొదలగు గ్రామములను దర్శించి గ్రామ సేవాసంఘములు, గ్రామస్థులు ఇచ్చిన స్వాగతముల నందుకొనిరి.

ఫిర్కా అభివృద్ధి మహాసభ

జిల్లా కలెక్టరు శ్రీ సి. వివేకానంద మూర్తిగారి అధ్యక్షతను హిందూపురం ఫిర్కా అభివృద్ధి మహాసభ నిన్నటిరోజు సాయంకాలం 5 ఘంటలకు వివేకానంద ఉన్నత పాఠశాలావరణములో విజయవంతముగ జరిగెను. గౌ॥మంత్రి బి పరమేశ్వరన్ గారు మహాసభను ప్రారంభించుచు 1946 సం॥మున శ్రీ టి ప్రకాశంగారి ధర్మమా అని ఫిర్కా అభివృద్ధిశాఖను మదరాసు ప్రభుత్వమువారు హిందూదేశ మందంతటికినీ ప్రప్రథమముగ ప్రారంభించిరనియు, ఫిర్కా అభివృద్ధిశాఖను నిర్వహించుటలో మదరాసు ప్రభుత్వమువారు చాల గడ్డు సమస్యలనెదుర్కొనవలసివచ్చినను, అన్నిటినీ ధైర్యముగ ఎదుర్కొన్నారనీ, గ్రామసీమలకు తాము చేయగలిగినది చేయడానికి ప్రభుత్వం వెనుదీయడం లేదనియు, గ్రామసీమలు అభివృద్ధి అవడానికి గడచిన రెండు యేళ్లు చాలదనియు, గ్రామాభివృద్ధి కార్యక్రమము నిజముగ చాలచిక్కులతో నిండినదనియు, తెలిపిరి.

హిందూపురము ఫిర్కా అభివృద్ధి కార్యక్రమము చాల బాగా నాసుతూ వుందనియు, రిపోర్టులద్వారానూ, తాము స్వయంగా తనికీ చేయడం ద్వారాను ఫిర్కాలో కార్యక్రమము చాల బాగ జరిగినదనీ, ప్రజల అధికారుల సహకారం కూడ యిందుకు చక్కగా వుందనియు, రాయలసీమజిల్లాలలో యిదే తాము ప్రథమముగా తనికీచేసిన ఫిర్కా యనియు, కార్యక్రమము చాల సంతృప్తిగా వుందనియు, ఈ స్కీము విజయవంతము కావడానికి గ్రామసేవకులు కారకులనియు, అట్టివారు గ్రామాలకు కావలసిన అన్ని సదుపాయాలను సక్రమంగా సేకరించి గ్రామాల నన్నివిధాల అభివృద్ధికి తీసుకరావాలని తెల్పుచు అనంతపురం జిల్లాలో శ్రీ కల్లూరు సుబ్బారావువంటివారి సలహాలతో ప్రజలు అభివృద్ధికి రాగలరని ఆశించుచు అందరికి వందనాలు తెలుపుచు తమ ప్రారంభోపన్యాసాన్ని ముగించిరి

అధ్యక్షులు తమ ఉపన్యాసములో ప్రస్తుత ఆదర్శఫిర్కాలలో చేయుచుండు కార్యక్రమాన్ని, వాటి ప్రజోపయోగాన్ని బట్టి యితర రాష్ట్రములవారు, జిల్లాలవారు యిదే కార్యక్రమాన్ని ప్రారంభించగలరని ఆశించిరి. శ్రీ కల్లూరి సుబ్బారావుగారి వందనములతో సభ ముగిసెను. స్వ వి

ఎం. ఎస్. ఎం. రైల్వేవర్కర్ల యూనియన్ ప్రతినిధులసభ

బిర్రుసుంట, జులై 11. ఎం. ఎస్ ఎం. రైల్వే వర్కర్ల యూనియన్ వివిధ శాఖల ప్రతినిధుల సభ కామ్రేడ్ బి. వీరయ్య (బెజవాడ బ్రాంచి ఉపాధ్యక్షుడు) అధ్యక్షతక్రింద నిన్న నిక్కడ జరిగింది 40 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ యూనియన్‌ను ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధిస్తూనూ, యం. యస్. యం రైల్వే కార్మికుల కందరికీ వర్కర్సు యూనియన్ ఒక్కటే ప్రాతినిధ్యసంస్థగా అడ్మినిస్ట్రేషన్ గుర్తించాలనీ, ఈ సభ కోరుతూ తీర్మానించారు. ప్రతి కార్మికునికి కనీస జీతభృతి రు 55 లు, జీవితానికి తగిన న్యాయమైన కరువుభత్యం, పని న్యాయంగా, నిరుద్యోగభృతి ప్రభుత్వం కలుగజేయాలనీ, పరిశ్రమలు జాతీయం చేయాలనీ కూడా తీర్మానించారు.

కామ్రేడ్ కె యల్. నరశింహం (అధ్యక్షుడు), యం. కే. మారాగీ (కార్యదర్శి), యస్. మాణిక్యం (కోశాధికారి) గార్లితో తాత్కాలిక కార్యవర్గమును ఎన్నుకొన్నారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు ఎల్. కనకయ్యగారి వందనములతో సభ ముగిసెను.

త్యాగరాయచెట్టి హైస్కూలు,
వాషర్‌మన్‌పేట - మద్రాసు.

22-7-49 నుండి 1-8-49 వరకు స్కూలు ఆవరణలో గొప్ప పాటకచేరీలు

స్కాలర్‌షిప్ ఫండ్ సహాయార్థము

ప్రోగ్రాము:

22-7-49 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు
గంధర్వగాన రత్న, సప్తస్వరవిశారద
ఎం. కె. త్యాగరాజ భాగవతార్ గాత్రము
నేతురామయ్య ఫిడేలు
కొత్తాలం శివపడివేలు పిళ్ల మృదంగం
టి ఎస్ విశ్వపద్రి అయ్యర్ ఘటం
రాయపురం సుబ్రహ్మణ్యం కంజీర

23-7-49 శనివారము సా. 4 గం. ల నుండి 6-45 గం ల వరకు
ఎం. కే. రాజమాణిక్యం గాత్రము
టి బాలసుబ్బరాయలు ఫిడేలు
ఎస్ వి ఎస్. నారాయణ మృదంగం
రాయపురం సుబ్రహ్మణ్యం కంజీర
రాత్రి 7 గం ల నుండి 9 గం ల వరకు
కుమారి కమలా భరతనాట్యం
భరతనాట్య కళాకేసరి వజపూర్ రామయ్యపిళ్ల భరతనాట్యాచార్యుడు

24-7-49 ఆదివారము సా 6 గం లకు
సంగీతవిద్వాన్
హొన్నప్పభాగవతార్ గాత్రము
మైసూరు భువనేశ్వరయ్య ఫిడేలు
మైసూరు ఎం ఎల్ వీరభద్రయ్య మృదంగం
విద్వాన్ వేలాయుధం కంజీర

25-7-49 సోమవారము సా 6 గం లకు
త్రిచూర్ ప్రేమావతి భరతనాట్యం
కన్నప్పమొదలియార్ (భరతనాట్యాచార్యులు)
ఎం ఎస్ శేషాద్రి అయ్యంగార్ గాత్రము
మృదంగ విద్వాన్ ఎం ఆర్ దొరైరాజ్ అయ్యర్ మృదంగం

26-7-49 మంగళవారము సా 6 గం లకు
ధర్మపుర ఆస్థాన విద్వాన్ ఇళాయ్ అరసు
ఎం. ఎం. దండపాణి దేశికార్ గాత్రము
త్రావెన్కూరు ఆస్థాన విద్వాన్ గోవింద రాజపిళ్ల ఫిడేలు
మద్రాసు ఏ కన్నన్ మృదంగం
టి. ఎస్ విశ్వపద్రి అయ్యర్ ఘటం
రామమిర్తం కంజీర

27-7-49 బుధవారము సా 6 గం. లకు
గానకళాధర
మధురై మణిఅయ్యర్ గాత్రము
సంగీతకళానిధి రాజమాణిక్యంపిళ్ల ఫిడేలు
వలని ఎం సుబ్రహ్మణ్యంపిళ్ల మృదంగం
మన్నార్‌గుడి ఆదిముగంపిళ్ల కంజీర
మన్నార్‌గుడి నటేశపిళ్ల మోర్సింగ్

28-7-49 గురువారము సా 6 గం లకు
మధుర గీతవాణి
ఎన్. సి. వసంతకోకిలం అండ్ పార్టి గాత్రము

29-7-49 శుక్రవారము సా. 6 గం లకు
త్రావెన్కూరు సంస్థాన విద్వాన్,
జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యపిళ్ల గాత్రము
సంగీతకళానిధి రాజమాణిక్యంపిళ్ల ఫిడేలు
వలని ఎం సుబ్రహ్మణ్యపిళ్ల మృదంగం
మన్నార్‌గుడి ఆదిముగంపిళ్ల కంజీర
మన్నార్‌గుడి నటేశపిళ్ల మోర్సింగ్

30-7-49 శనివారము సా 6 గం లకు
మాస్టర్ ఆర్డిస్టు హాస్యచక్రవర్తి
ఎన్. ఎస్. కృష్ణన్ అండ్ పార్టి
కిందనార్ కాలక్షేపం

31-7-49 ఆదివారము సా 6 గం. లకు
సప్తస్వరవిశారద
కే. బి. సుందరమ్మాళ్ గాత్రము
తిరువళ్లూర్ సుబ్రహ్మణ్యం ఫిడేలు
కల్పతి రామనాథం మృదంగం
టి ఎస్ విశ్వపద్రి అయ్యర్ ఘటం
రాయపురం సుబ్రహ్మణ్యం కంజీర

1-8-49 సోమవారము సా 6 గం. లకు
గానకోకిల ఎం.ఎల్.వసంతకుమారి అండ్ పార్టి గాత్రము

ప్రోగ్రాం అవసరమైనచో మార్చబడును.

సీజన్ టిక్కెట్ల రేట్లు: 1 వ తరగతి రు. 30/- 2 వ తరగతి రు. 20/- 3 వ తరగతి రు. 15/- గ్యాలరీ రు. 7-8

టిక్కెట్లు దొరకు చోట్లు
(1) త్యాగరాయచెట్టి హైస్కూల్ వాషర్‌మన్‌పేట. (2) సూట్ పెల్ డ్రేపరీ, 213 మింట్ స్ట్రీట్. సమీతంగివద్ద మద్రాసు. (3) రాజా కాఫే, ఎలిఫెంట్ గేటు (4) శ్రీ రైమనవాల స్టోర్సు, 25 త్యాగరాయరోడు, త్యాగరాయనగరు (5) పి. ఎస్ మణి అండ్ కంపెనీ, 2/4 బ్రాంట్‌రోడు

ఎం. ఎం. దండపాణిదేశికార్, ఆర్గనైజరు.

రేడియో యేర్పాట్లు చంద్రా రేడియో సర్వీస్,
ఎలెక్ట్రిక్ ఇన్‌స్టలేషన్సు కంట్రాక్టరు శివ అండ్ పతి అండ్ కంపెనీ.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టరు పిళ్లాపాపయ్యపాత్రుడుఅండ్ బ్రదర్స్

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి.	తిరుచినాపల్లి బ్రాంచి
7, సారంగపాణి కోవిల, తూర్పువీధి,	15 పుగళియపిళ్లివీధి, తెప్పకుళం. P.O



చైనా కమ్యూనిస్టు రేవుల దిగ్బంధం

బ్రిటన్ రెండవ అధిక్షేపణ

లండన్, జూలై 12 కమ్యూనిస్టు రేవులను చైనా ప్రభుత్వం దిగ్బంధించటం విషయంలో, బ్రిటన్ చైనా ప్రభుత్వానికి లోగడ పంపిన అధిక్షేపణ కాక, తిరిగి వేరొక అధిక్షేపణ పంపినట్లు బ్రిటిష్ కార్యాలయం అధికారి ఒకరు తెలుపుతున్నారు. ఈ అధిక్షేపణను కాంటన్ లోనున్న బ్రిటిష్ రాయబారి నిన్నటి దినం ఈ అధిక్షేపణను చైనా ప్రభుత్వానికి అందజేశారు. ఈ రెండవ అధిక్షేపణలోని వివరాలేవీ ఆయన బయలుపర్చలేదు.

ఈ దిగ్బంధచర్య అశాస్త్రీయమనీ, అందుచేత దానిని బ్రిటన్ గుర్తించదనీ, వెనక ప్రకటించిన దృక్పథాన్నే బ్రిటన్ తిరిగి దీనిలోకూడా ఉద్ఘాటించి వున్నట్టు అభిజ్ఞ వర్గాలవల్ల తెలుస్తున్నది.

మొదటి అధిక్షేపణకు చైనాప్రభుత్వం యిచ్చిన సమాధానంలో ఈ చర్య శాస్త్రీయమైనదేనని చెప్పివుంది. ఇగి అసలు 'దిగ్బంధచర్య కాదనీ' అందుచేత యీ విషయంకు కమ్యూనిస్టుల 'ప్రతిపత్తు హక్కులు' అన్న ప్రశ్నే లేదనీ వారు వాదించుతున్నారు.

రేవుల్లోపైన యీ దిగ్బంధం జూన్ 26 వ తేదీ ప్రారంభమైంది.

పాశ్చాత్యులయెడ చైనా కమ్యూనిస్టుల వైఖరి

వాషింగ్టన్, జులై 11: చైనాలో పాశ్చాత్యులకు మొహం చెల్లకుండాచేయడానికి కమ్యూనిస్టులు ఒక నిర్దిష్ట పథకం ప్రకారంగా కార్యక్రమం నడుపుతున్నారని, అమెరికా విదేశాంగశాఖోద్యోగులు అభిప్రాయ పడుతున్నారు. రోడ్డు నియమములను ఉల్లంఘించినన్న విషయంతో గడచినవారం షాంఘైలోని అమెరికన్ కైస్ కన్సల్‌ను అగౌరవపరిచి చావ చికిత్సతన్ని, బహిరంగంగా తుమార్చా ఇప్పించుకొని మరీ విడిచిపెట్టారు ఈసంఘటన, కమ్యూనిస్టులు పెడుతున్న అల్లరులకు మకుటాయమానంగా ఉన్నది. కమ్యూనిస్టులకు క్రమబద్ధమైన ప్రభుత్వం లేకపోవుటచేత ఇలా ఆటలాడడానికి వారికి మరీ వీలుగా వుంది ఈ సంఘటనపై ఏమి చేయవలెనో స్టేట్ డిపార్టుమెంటు ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు.

విదేశీయుల ఎడ చైనా కమ్యూనిస్టుల వైఖరి

శాన్‌ఫ్రాన్సిస్కో, జులై 13 "కమ్యూనిస్టు చైనాలోవున్న విదేశీయులు ఎవరైనా సరే యిచ్చటి ప్రభుత్వం అనుసరిస్తున్న శాసనాలకు బద్ధులు కావలసిందే" అని నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ రేడియో ప్రకటించింది

షాంఘైలో అమెరికన్ కైస్ కాన్సల్‌గా వుంటున్న విలియం అలివ్ రహదారి నిబంధనలను అతిక్రమించి వ్యవహరించినందుకుగాను అతనిని అగౌరవపరిచి, రూడు రోజులపాటు కస్టడీలో వుంచిన వైనాన్ని గురించి వ్యాఖ్యానించడంలో పీపింగ్ రేడియో పై విషయాన్ని స్పష్టం చేసింది.

అలివ్ అగౌరవాన్ని గూర్చి చైనా కమ్యూనిస్టులు ఒకవిధంగాను, అమెరికన్ విదేశాంగ శాఖవారు ఇంకోరకంగాను బుతున్నారు అలివ్‌ను పట్టుకొన్న అనంతరం అతనిని మూడురోజులపాటు తిండి, తిప్పలు సరిగ్గా ఇవ్వక నానాబాధలు పెట్టి అతనిచేత అమెరికా ప్రభుత్వాన్ని దూషిస్తూ ఒక అభిప్రాయం గాదంటి కం చేయించాలని, ఒక క్షమాపణ వ్రాతీసుకోవాలని ప్రయత్నించారని అమెరికా స్టేట్ శాఖవారు బయట పెట్టారు

కమ్యూనిస్టులు ఇ కోవిధంగా తమపత్రికల్లో వ్రాసారు. కోమింటాంగ్ నాయకులతోను వ్యవహరించినట్లు ఏ విదేశీయుడు ఇక్కడ వ్యవహరించరు కనీలు లేదు ఇక్కడ ఇప్పుడు ప్రజలే అధికారంలోకి వచ్చారు ఏ విదేశీయుడైనా వారిని అవమానించినా, లేక అధిక్షేపించినా మేలుచూచి పూరికొనేది శ్రు

కమ్యూనిస్టు వైపాలు అ ... వున్న ఏ కొసవాళ్ళ వారు తిరస్కరించేగుకు వీలులేదు అచ్చట కాపవాలు వారు గౌరవిస్తే, వారికి ఎటువంటి చేటు న్నూ రాదు. అటువంటివారిని ఇచ్చటి ప్రభుత్వం రక్షిస్తుంది.

కొరియా పునర్నిర్మాణానికి అమెరికా సహాయం

1 కోట్ల డాలర్ పథకం

వాషింగ్టన్ జూలై 12 కొరియా పునర్నిర్మాణకార్యక్రమాలకు గాను 1కోట్ల డాలర్ పథకాన్ని అమెరికన్ సెనెటు తాలూకు విదేశ వ్యవహార సంఘం ఆమోదించింది

ఈ విషయాన్ని సెనెటర్ టాంకన్ ఎల్లీ ప్రకటించాడు.

అమెరికాలో ఆర్థిక మాంద్యం ఏర్పడలేదు

ట్రూమన్ అధ్యక్షుని ప్రకటన

వాషింగ్టన్, జులై 13 "అమెరికాలో ఆర్థికమాంద్యం ఏర్పడలేదు" అని ట్రూమన్ సభాపతి నేడు ఒక రేడియో ఉపన్యాసంలో స్పష్టంచేశారు.

ఇప్పుడు అమెరికాలో ప్రవర్తిల్లుతున్న ఆర్థిక పరిస్థితిని మాంద్యం అని అనడానికి వీలులేదని ఆయన అన్నారు అమెరికా గనుక సరియైన మార్గాలలోపోయినట్లయితే అసలు ఆర్థికమాంద్యమే ఏర్పడకపోవచ్చునన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు

బెర్లిన్‌లో రోడ్ల దిగ్బంధనం

సోవియట్లకు బ్రిటన్ అధిక్షేపణ

బెర్లిన్, జూలై 13 బెర్లిన్‌లో రోడ్ల విషయంలో ఒక మోస్తరు దిగ్బంధన విధానాన్ని అనుసరిస్తున్న కారణంగా సోవియట్ అధికారులకు బ్రిటిష్ మిలిటరీ ప్రభుత్వంవారు తీవ్రమైన అధిక్షేపణను తెలియజేశారు.

అసలు ఈ విషయమై సంప్రదించడానికిగాను నాల్గు అగ్రరాజ్యాల అధికార ప్రతినిధులు సమావేశమైనారు. 2½ గంటలపాటు చర్చలు జరిగాయి. ప్రస్తుతం సోవియట్ అధికారులు అనుసరిస్తున్న ఈ అర్థ దిగ్బంధన విధానాన్ని గూర్చి చర్చల్లోకి దిగేసమయానికి సోవియట్ ప్రతినిధి జనరల్ కోటికోవ్ ఈ విషయాన్ని తన పై అధికారులకు తెలియజేస్తానని చర్చను అంతటితో పరివారించాడు.

ఈ సమావేశానంతరం పత్రికా విలేఖరుతో మాట్లాడుతూ బ్రిటిష్ ప్రతినిధి పరిస్థితి నానాటికి అధ్వాన్నమై పోతున్నదని తెలియజేశారు.

అట్లీ కలుగజేసుకుంటే సమ్మెను విరమిస్తాం

బ్రిటిష్‌ప్రధానికి కెనడారేవు పనివాండ్ర వర్తమానం

మాంట్రియల్, జులై, 13· కెనడాలో జరుగుతున్న రేవుపనివాండ్ర సమ్మెలో బ్రిటిష్ ప్రధాని అట్లీ కలుగజేసుకొని పరిష్కరించవలసిందని కోరుతూ పైపని వాండ్ర యూనియన్ ఆయనకు వర్తమానం చేశారు.

బ్రిటన్‌లో ప్రస్తుతం జరుగుతున్న సమ్మెకు కెనడాలో జరుగుతున్న సమ్మెయే కారణం అట్లీ ప్రధాని గనుక కలుగజేసుకొని నిగ్రహం తమకు ప్రభుత్వానికి జరిగిన ఏర్పాటునుపరించి సమ్మెను పరిష్కరించినట్లయితే, తాము తమ కోర్కెల నన్నింటిని ఉపసంహరించుకోగలమని వారు ఈ వర్తమానంలో తెలియజేశారు.

కమ్యూనిస్టు వాఙ్మయం చదవటం కూడ అపరాధమే

పోప్ హెచ్చరిక

వాటికన్, జులై 13 రోమన్ క్యాథలిక్ జగద్గురు పీఠమైన వాటికన్, బుతిపూరకంగా కమ్యూనిజాన్ని సమర్థించే క్యాథలిక్‌లను వలివేయటం జరుగుతుందని శేటిబాత్రి హెచ్చరించింది కమ్యూనిజాన్ని ఆమోదించిన వారికీ, కమ్యూనిస్టు వాఙ్మయాన్ని ముద్రించినవారికీ, పంచిపెట్టిన వారికీ, ఆ వాఙ్మయాన్ని చదివినవారికీ పుణ్య సంస్కారాలు చేయబడవని వాటికన్ హెచ్చరిక చేసింది.

నేడు రోమ్‌లో ఫియాట్ మోటారు ఫ్యాక్టరీదగ్గర సమ్మెచేస్తున్న కార్మికులకూ, సమ్మెచేయనివారికీ సంఘర్షణ జరగ్గా పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి లాఠీఛార్జి చేశారు. నగరంలో అనేకచోట సంఘర్షణలు జరుగుతుండగా పోలీసులు అక్కడకు పరుగులెత్తారు కమ్యూనిస్టు ప్రాబల్యం గల కార్మిక సంఘం ఆధ్వర్యాన సమ్మెచేసిన 7 లక్షల మంది లోహకార్మికులు ఒకరోజుపాటు చేసిన సమ్మెలో ఇది జరిగినది

650 మంది మిలిటరీ డిపో ఉద్యోగుల తొలగింపు

జబ్బల్‌పూర్, జులై 18 జబ్బల్‌పూర్‌లోని మిలిటరీ డిపోలో పని చేస్తున్న తాత్కాలిక పనివారిలో దాదాపు 650 మందిని నిన్న పనినుండి తొలగించారు. త్వలో ఇంకా 350 మందిని తొలగిస్తారు.

ఉత్తరకొరియా నుంచి రష్యన్ సైన్యాల ఉపసంహారం

ఎంతవరకునిజమో తాముచూచి తేల్చుకోవలసి వున్నదని కొరియా కమిషన్ ఉద్ఘాటన

లేక్‌సక్సెస్, జులై 13 ఉత్తర కొరియానుంచి రష్యన్ బలాలు తరలిపోయింది, లేనిదీ, తాము కళ్లారా చూచి నిశ్చయించుకొనే సాధనాలాన్ని కల్పించవలసిందని కోరుతూ ఐక్యరాజ్యసమితి తాలూకు కొరియా విచారణ సంఘం రష్యాను కోరారు.

1949 జనవరి 1 వ తేదీనాటికే తన సైన్యాలను ఉపసంహరించి, అచ్చట ఒక రిపబ్లిక్‌ను నెలకొల్పినట్లు రష్యా ప్రకటించింది

తమకు తగిన సాధనాలు కల్పిస్తే అచ్చటికిపోయి ఈ ఉపసంహార విషయాల్ని తేల్చుకొని రాగలమని రష్యాకు ఒక ఉత్తరాన్ని అందజేయవలసిందిగా సమితి తాత్కాలిక కార్యదర్శి ట్రైయన్ ప్రైన్‌ను కొరియా కమిషన్ కోరింది.

అట్లాంటిక్ రాజ్యాలకు అమెరికా సైన్య సహాయం

"ఖర్చు తగ్గింపము" అని అమెరికా విదేశాంగ కార్యదర్శి పట్టుదల

వాషింగటను, జులై 13 అట్లాంటిక్కు రాజ్యాలతో అమెరికా వ్రాసికొన్న ఒడంబడిక ప్రకారంగా అట్లాంటిక్కు రాజ్యాలకు సైనిక సహాయము చేయు నిమిత్తము 145 కోట్ల డాలరులను ఖర్చు చేయవలసియున్నది. ఇంత మొత్తమును తగ్గించుటకు యెంతమాత్రము అంగీకరింపజాలమని అమెరికా విదేశాంగ కార్యదర్శియగు డీన్ అచిసన్‌గారు నేడు పత్రికా ప్రతినిధులతో పప్పిరి సమీప యూరోపియను రాజ్యాలకు ఆయుధములను సప్లయి చేయుటకు కొన్ని సంవత్సరాల వరకు అమెరికా పూనుకొనవలసియున్నదనిన్నీ అట్లాంటిక్ ఒడంబడికవల్ల యీ బాధ్యత అమెరికాకు ఏర్పడినదనిన్నీ అమెరికా శాసన సభ్యులు చెప్పిన మాటలు అసత్యపూరితములని డీన్ అచిసన్‌గారు త్రోసి పుచ్చిరి

అట్లాంటిక్ ఒడంబడిక

సెనెట్‌కు డల్లెస్ విజ్ఞప్తి

వాషింగ్టన్, జులై 13· అట్లాంటిక్ ఒడంబడికను ఆమోదించవలసిందని జాన్ డల్లెస్ నేడు అమెరికన్ సెనేటుకు ఒక విజ్ఞప్తి చేసారు. డల్లెస్ రిపబ్లికన్ పార్టీవాడు. విదేశీవ్యవహారాధికారుడు.

ప్రపంచంలో శాంతి స్థాపన విషయంలో ఈ ఒడంబడిక అతి ముఖ్యమైనదిగా అయిన భావించారు

ఆంగ్‌సాన్ వార్షిక దినోత్సవములు

రంగూన్, జులై 14 జులై 19 లగాయతూ వారంరోజులపాటు ఆంగ్‌సాన్ వార్షిక దినోత్సవములు జరపడానికి బర్మా ప్రభుత్వం నిర్ణయించింది

లండన్ రేవులలో సైనికసహాయం

లండన్, జులై 14 లండను రేవు కార్మికుల సమ్మె కారణంగా అక్కడి నౌకలలోని సరుకును దించడానికిగాను ఉపయోగిస్తున్న సైనికుల సంఖ్య నేడు పెంపు చేయబోతున్నారు. అంటే, ఇకమొత్తం 4500 మంది సైనికులు ఈ కార్యకలాపంలో పాల్గొనుచుతారన్న మాట

బ్రిటిష్ ప్రభుత్వానికి ప్రతికూల పక్షపోడ్పాటు

లండన్ రేవు కార్మికుల సమ్మెను భగ్నం చేయుటలో బ్రిటిష్ ప్రభుత్వ పక్షము ప్రతికూలపక్షముకూడా చేసులు కలిపి పనిచేయుచున్నవి అనాంతర పరిస్థితి ఏర్పడినట్లు ప్రభుత్వము వెలిబుచ్చిన ప్రకటనను ప్రతిపక్షమువారు కూడా బలపరుచుచున్నారు

గ్రుడ్డివారికి పూలశోట

ఉత్తర ఇంగ్లండులో సండగులండు నందు అంధుల ఆనందానికై ప్రత్యేకంగా ఒకపూలతోట ఏర్పాటు చేయుచున్నారు ఇటువంటి సౌకర్యం యింతవరకు యింకెక్కడా తలపెట్టలేదు ఇందు మొక్కలకు పేరు రూపు లిళ్ళలపై పేర్లు ఉబ్బెత్తుగ వెక్కడగు మంచి వాసన గల పూల మొక్కలనే నాటెదరు.

ఐక్యరాజ్యసమితి ఆర్థికమండలి సమావేశం

భారతదేశపు ప్రతిపాదన

జనీవా, జులై 13 'వివిధదేశాల మధ్యనూ పరస్పరం ఒడంబడికలు పెంపొందించుకుని ఆహారసమస్యను తీర్చుకోవాలి' అని భారతదేశం నేడిచ్చట జరిగిన ఐక్యరాజ్యసమితి ఆర్థిక-సాంఘిక మండలి సమావేశంలో ఒక ప్రతిపాదన చేసింది ఈ తీర్మానానికి సమావేశంలో ఎక్కువ సానుభూతి రాలేదు.

కొన్నిప్రాంతాలలో ఆహారధాన్యాలు చాలా మిగిలివున్నాయనీ, అయినప్పటికీ, అధిక సరలవల్ల తిక్కినకొరతప్రాంతాలవారు మాడిపోవలసి వస్తున్నదనీ భారత ప్రతినిధి వాదించారు.

ఈ మండలివారు యీ తీర్మానాన్ని విచారించటానికి ఒక ప్రత్యేక ఉపసంఘాన్ని నియమించటానికి తీర్మానించారు

"ఇలాటి ఒడంబడికలు చేసుకోవటం అయాదేశాలకు సంబంధించిన ప్రత్యేక సమస్య తిక్కిన దేశాలన్నీకూడా ఇదే విధానాన్ని అనుసరించాలని కోరటం మంచిదిగాదు" అని రష్యన్ ప్రతినిధి అన్నారు.

అమెరికా, డెన్మార్కు ప్రతినిధులు 'ఈ తీర్మానం చాలా అసందిగ్ధంగానూ, ఏకపక్షాభిప్రాయంగానూఉన్నదన్నారు.

ఈ ఉపసంఘంలో, అమెరికా, బ్రేజిల్, ఆస్ట్రేలియా, రష్యా, ఇండియా ప్రతినిధులుంటారు. భారతప్రతినిధి ఈ ఉపసంఘనియామకాన్ని అభినందించారు.

ఐక్యరాజ్యసమితి ఆహార-వ్యవసాయ సంఘ ప్రతినిధి యస్. యల్. మాగ్‌డొగల్ 'మిగులు ధాన్యాల విషయం ఇప్పట్నుంచి ఆలోచించ బడుతున్నదనీ, ఇందు విషయమై, నవంబర్‌లో జరగనున్న ఆహారసంఘ సమావేశంలో ఒక నివేదిక సమర్పింపబడ తుందనీ అన్నారు.

ఫ్రాన్సుకు ప్రధాని నెహ్రూ సందేశం

న్యూఢిల్లీ, జులై 14: జులై 14 వ తేదీన రానున్న ఫ్రాన్సు విప్లవదినోత్సవ సందర్భమున భారతప్రధాని పండిట్ నెహ్రూ ఫ్రెంచి విదేశాంగమంత్రి రాబర్ట్ షూమన్‌కు ఈ క్రింది విధంగా సందేశం పంపెను —

ఈ జాతీయ దినోత్సవ సందర్భమున భారతదేశముయొక్క శుభాకాంక్షలను అభినందనలను ఫ్రెంచి ప్రభుత్వమునకు ప్రజలకు అందజేయగోరుచున్నాను. సంప్రదాయ సిద్ధంగా స్వాతంత్ర్య కాముకమైన మీదేశమూ ఇటీవలనే స్వతంత్రమైన మాదేశమూ కలిసి కట్టుగా కృషిచేస్తూ, స్వేచ్ఛా స్వాతంత్ర్యములను సర్వప్రపంచ పర్యాప్తం చేయగలవని ఆశిస్తున్నాను." ఫ్రెంచి విదేశాంగమంత్రి షూమన్ ఈ విధంగా ప్రత్యుత్తరం ఇచ్చెను —

ఈ జాతీయోత్సవ సందర్భమున మీరు పంపిన శుభ సందేశమునకు ఎంతయు కృతజ్ఞుడను. మానవజాతియొక్క మహాల్లక్ష్యాల సాధనలలో ఫ్రాన్సు ఇండియాలు సహకరించి కృషిచేయగలవని నేనూ మీవలెనే ఆశించుచున్నాను "

వెనకబడివున్న దేశాలం అర్థిక ప్రణాళిక

అమెరికన్ ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టబడింది

వాషింగ్టన్, జులై 13 వెనకబడివున్న దేశాల అభివృద్ధిని పురస్కరించుకొని ట్రూమన్ పన్నిన పథకం నిన్నటి రోజున అమెరికన్ ప్రతినిధుల సభలో ప్రవేశ పెట్టబడింది.

సైనిక తాలుకు బ్యాంకింగుకమిటీ అధ్యక్షులు బ్రెంట్ స్పెన్స్ దీనిని ప్రవేశపెట్టారు

ఈ బిల్లుమీద మాటలాడుతూ, ప్రభుత్వము శ్రద్ధగత్తమైన పెట్టుబడి విషయములో ఇచ్చిన సలహా హామీనిమీర్చి తన్న ఎంతమాత్రం ఇరికించుకోదని, అటువంటి హామీ ఇచ్చే అధికారాన్ని ఎగ్జిక్యూటివ్, ఇంపోర్టు బ్యాంకువారికి మాత్రం ఇస్తుందని అన్నారు

పారిశ్రామిక వాణిజ్య విషయాలు

బొంబాయి, జులై 13 భారతీయ నూలు వస్త్ర పరిశ్రమకు కావాల్సిన యంత్ర పరికరాలను తయారుచేసే దేశీయ పరిశ్రమలకు రక్షణ ఇవ్వవలెనని పారిశ్రామికులు కోరిన కోరికమీద టారిఫ్ బోర్డ్ ఈ వేళనే విచారణ ముగించింది నేతయంత్ర పారిశ్రామికులు మడిపదార్థాలకై ఇబ్బందులుపడుటంలేదనీ, వారు తయారుచేసినవి సంతృప్తికరంగా పని చేస్తున్నప్పటికీ ఇంకా అభివృద్ధి చేసే అవకాశం ఉన్నదనీ ఈ విచారణలో తెలిసినది యంత్రాల విడిభాగాల డిపోలను నేత పరిశ్రమ కేంద్రాల్లో తెలిపించాలని నేత మిల్లు యజమానులు కోరారు.

నేత మిల్లులను అభివృద్ధిచేసే విషయమై ప్రభుత్వం పెట్టిన నిషేధాలవల్ల దేశంలో తయారైనయంత్రభాగాలఅమ్మకానికేమీ మీదెబ్బ తగల్లేదని టెక్స్‌టైల్ కమిషనర్ టారిఫ్ బోర్డుకి తెలియజేశాడు.

కలకత్తాలోనే దేశీయ తేయాకును వేలంద్వారా అమ్మించేవిషయమై పరిశీలించుటానికి నియమించబడ్డ ఆట్టూర్ కమిటీ ఈ నెలాఖరుకువిచారణప్రారంభిస్తుంది. కమిటీ పంపిన ప్రశ్నావళిని వివిధ వర్గాలు జవాబులు పంపగా జవాబులను పరిశీలించటం జరుగుతున్నది.

బొంబాయి మార్కెట్

బొంబాయి వెండి, బంగారుమార్కెట్ ఈవేళ కూడా—ఇది నాలుగోరోజు—మూసివేయబడి ఉన్నది. బులియన్ ఎసోసియేషన్ వారి ప్రకటనను పట్టి ఇది 15 వ తేదీవరకూ మూయబడే ఉండవచ్చును. మార్కెట్ మూసినప్పటికీ చాటుగా కొంతమంది బయానా వ్యాపారం [షన్] జరపటంవల్ల అవాంతర పరిస్థితులు ప్రకటించడిజే పరిస్థితులు తొలగిపోయినవనీ, బయానా వ్యాపారం ఎక్కడికక్కడ పరిష్కారం చేయబడ్డదనీ తెలుస్తున్నది.

బొంబాయి షేర్‌మార్కెట్లో మొదటిలో ధరలు నిలకడగానేవున్నాగాని వెండి, బంగారు మార్కెట్ వ్యవహారంచక్కబడవచ్చునన్న అవకాశం ముగింపు వేళకు కనిపించటంవల్ల అప్పుడుబాగాకొలుకున్నవి ఉక్కుకంపెనీలషేర్లు బాగాపెరిగినవి. టెక్స్‌టైల్స్ క్రమక్రమంగాకొంచెంకొంచెం అభివృద్ధినీ చూపినవి. బ్యాంకుల షేర్లు కొంచెం పెరిగిపోయినవి కాని ప్రభుత్వ సెక్యూరిటీలు కొంచెం తగ్గుదలను చూపినవి.

తాతా [డిఫర్డ్] 1147—8—0 నుంచి 1170 దాకావెళ్లి 1166—4—0 దగ్గర నిలిచిపోయింది తాతా ఆర్డినరి 244-8-0 దాకా వెళ్లి 243-12-0 దగ్గర నిలిచిపోయింది. ఇండియన్ ఆయర్న్ 21-4-0 నుంచి 21-5-0కూ బెంగాల్ స్టీల్ 16-4-0 నుంచి 16-6-0 కువెళ్ళినది సిమెంట్స్ మొదలైనవి కొంచెం తగ్గినవి.

సెంట్రల్ బ్యాంకు 76-8-0 కూ, ఇంపీరియల్ [పూర్తిగా చెల్లించబడ్డది] 1775 కూ పెరిగినవి. 3% సెక్యూరిటీలు 93-4-0 కి దిగినవి.

రేడియో ప్రోగ్రాములు

జూలై 16-వ తేదీ శనివారం

మద్రాసు (ఎ)

ఉ॥ 7-0 స్వాగతము, 7-30 ఆర్ జయలక్ష్మి, 8-15 టాకీగీతాలు, 8-30 (బి)వలె, 9-15 మద్రాసు ప్రభుత్వ విద్యాభివృద్ధి పథకములు (ఇంగ్లీషు ప్రసంగం) 1 (బి) వలె, 1-40 ఫిల్టుగీతాలు, 2-10 (బి)వలె; 5-30 యస్. వెంకటస్వామిరాజు (గోటువాద్యం); 6-10 స్థానిక ప్రకటనలు మొ॥, 6-20 వసంత కృష్ణన్, 7-0 యస్. సుబ్రహ్మణ్యం; 7-30 అబ్దుల్ కరీంఖాన్ (రికార్డులు); 7-45 టి బృంద, టి ముక్త, 9-15 మద్రాసు ప్రభుత్వ అభివృద్ధి పథకములు-ప్రసంగము, 9-30 (బి) వలె;

మద్రాసు (బి)

7-0వార్తలు, 7-15జి యస్. బాలసుబ్రహ్మణ్యం (రికార్డులు), 8-30 బాలానందం, నిర్వహణ వ్యాపతి కామేశ్వరి, 1-0 మహిళామండలి, 1-50 వార్తలు; 2-0 వేణువు నిలయ విద్వాంసుడు; 6-20 సంధ్యాగానం (రికార్డులు), 6-30 గ్రామస్థుల కార్యక్రమం ప్రసాస్యాయ్యపు వివరాలు; వాక్స్వాతంత్ర్యము; మట్టి పెట్టు కింద చర్చ, నిజంగానే, శ్రీ శ్రీ గేయం, వ్యాఖ్యానం, ప్రకటనలు మొ॥, 7-0 వార్తలు; 7-15 గ్రామస్థులకు-వివిధ దేశాలలో రైతుజీవితము; అమెరికాలో-ప్రసంగము; దేశభాషాయీ, సూరదాసు భజన; 9-30 లలితా వెంకటరత్నం (రికార్డులు); 9-45 గీతా ఆర్కెస్ట్రా.

విజయవాడ

7-15 తువయూర్ యస్. రాజగోపాల శర్మ(రికార్డులు), 7-30 పి. లక్ష్మణరావు (వేణువు), 8-15 శ్రోతలు కోరిన రికార్డులు; 8-30 పి లక్ష్మణరావు (వేణువు); 1-0 తారాపథము (రికార్డులు); 1-40 వాద్యగీతి టి.యస్. రాజరత్నంపిళ్ళ, నాగస్వరం, 4-0 బొమ్మరిల్లు, పిల్లలకు; 5-30 రాచపూడి సీతాపతిరావు, 6-20 గీతా మంజరి (రికార్డులు); 6-30 గ్రామస్థులకు, 7-15 గ్రామస్థులకు; 7-30 ఉభయభాషలలో పరి (శ్రోతల ఉత్తరాలకు సమాధానం); 7-45 మద్రాసులోవలె; 9-15మద్రాసులో వలె, 9-30 గానసుధ (రికార్డులు) 9-40 యస్. యస్. నారాయణరావు.

మదరాసు మార్కెట్టు

బంగారు - వెండి

(ముగింపుధర - సాయం 6-30 గం॥లకు)

మదరాసు, జులై 14.

పవరన్ చిల్లరధర (అమ్మికపు పన్నుతో సహా)	74-14-0
పెట్లా బంగారు	114-10 0
మూస బంగారు	113-8-0
వెండి 100 తులాలు	165-0-0
వెండి ఒక తులం	1-12-0

వేరుశెనగ గింజలు

(531పౌనులు (ఒకటికి) మెషిన్ సరకు బజారు ధర) రు	180-0-0, 181-0-0
వేరుశెనగనూనె బజారు ధర (ఏవరేజి) కాండి 500 పౌ॥	365-0 0

నోటీసు

న్యాల్‌కాస్ కోర్టు, మద్రాసు

దావా నెం. 322 of 1949

వాది - అన్ రామలింగం చెట్టి

2-వ ప్రతివాది - నారాయణస్వామి పై తెలిపిన 2-వ ప్రతివాదికి నోటీసు

నీ మీదను మరిద్దరి మీదను రు 285/-లు ఖర్చులతో రాబట్టుకొనబడు వాది తెచ్చిన దావా 19-7-1949 తేది ఉదయము 10-45 గంటలకు మాననజ్ఞి గారి యెదుట విచారణకు వస్తుందా కోరుబడినది. ఆ రోజున నీవు హాజరుకానిచో నీ పక్షాన్ముగా నావా తీర్మానింపబడును

ఆర్. సుబ్రహ్మణ్యం,
సి హెచ్. శంకరరావు,
వాది తరపు కౌన్సిల్

13-7-49.

నోటీసు

నేషనల్ స్టార్ అస్యూరెన్సు కం॥లి.

14, పింజల సుబ్రహ్మణ్యం రోడ్డు, త్యాగరాయనగరు - మదరాసు.

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, 1938 భారతీయ బీమా చట్టము 43-వ సెక్షన్ క్రింద వివరింపబడిన రీతిగా, యిద్దరు పాలిసీహోల్డర్ల డైరెక్టరును యెన్నుకొను నిమిత్తమై 1949-వ సం॥ ఆగస్టు 20-వ తేదీ గురువారము సాయంత్రం 4 గంటలకు, మద్రాసు త్యాగరాయనగరు నెం 14, పింజల సుబ్రహ్మణ్యం రోడ్డునం దున్న కంపెనీ హెడ్డాఫీసులో, నేషనల్ స్టార్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ పాలిసీ హోల్డర్ల మీటింగు జరుగును.

కంపెనీవారిచే జారీచేయబడి యెన్నికతేదీముందు ఆరుమాసములు తక్కువకాకుండ అమలులో నున్న పాలిసీలు గలవారు మాత్రమే యీవన్నిందు ఎన్నికలలో వోటు చేయుటకు అర్హులగుదురు. మీటింగుకు హాజరు కావలచిన ప్రతి పాలిసీ హోల్డరు ప్రవేశపు చిట్టీని కంపెనీకి దరఖాస్తుపెట్టుకొనవలెను, అట్టి దరఖాస్తు 1949-వ సం॥ ఆగస్టు 20-వ తేది దాటకుండ కంపెనీకి చేరవలెను.

అప్రైనీలుగా కాకుండ యితరత్రా, మొత్తము రు. 3000/- లక్ష కంపెనీవారిచే జారీ చేయబడిన తీవ్ర పాలిసీలు గలవారు మాత్రమే యీవన్నిందు, అట్టి పాలిసీలు ఎన్నిక తేదీకి ముందు మూడు సంవత్సరములకు తక్కువ లేకుండ అమలులో నున్నయెడల, 1938 భారత బీమా చట్టము 43 వ సెక్షన్ క్రింద పాలిసీ హోల్డర్లు డైరెక్టర్లుగా యెన్నికకు అర్హులై యుండుదురు

కంపెనీ డైరెక్టర్లుగా నుండ అంగీకరించుటకు సిద్ధముగా నున్న అర్హతగలవారి నుండి, దరఖాస్తులు 1949 ఆగస్టు 20 వ తేది మీరకుండ కంపెనీ హెడ్డాఫీసుకు చేరునట్లు రిజిస్టరు పోస్టుద్వారా పంపవలెను.

(డైరెక్టర్ల బోర్డువారి అనుమతిని)
మద్రాసు, 11-7-49
(సం)టి.ఆర్. దేవరాజులు,
జనరల్ మేనేజరు.

ప్రకటన

తిరుపతి అశాస్త్రీయ ఉత్సవము

పుష్కరాలు, తిరుపతి తాలూకాలో కలరా వ్యాపించియున్నందున ప్రకృతిక [illegible] తిరుపతిని వదిలి వలచిన ప్రజలు, కలరా కు లోకాలు వేయించుకొనవలసినదిగా హెచ్చరిక చేయబడుచున్నారు.

అచ్చంపేటదర్శన జ్యోతిషం

మీ జాతకం పంపిన మీ సంపూర్ణజీవితచరిత్రం భృగు సం॥ మొ॥ గ్రంథముల ప్రమాణములతో వ్రాసి పంపెదము. వార్షిక 5-8-0 విసి వార్షికవేద, భృగు జ్యోతిషనిలయం, పోట, కోటిపల్లి పోస్టు

వర్తకులకు హామీ

పిల్లల ఆరోగ్యమునకు జే. డబ్ల్యు డిపోన్ గ్రైప్ వాటర్ గుణమునకు సాటియని విశ్వసించిన వారికి ఇవ్వవచ్చునన్నీ గుణమీయలేదన్నవారికి డబ్బు వాపసుచేసి మీనుండి వసూలు పొందవచ్చునన్నీ వర్తకు లందరికి హామీ ఇచ్చుచున్నాము

వి. యస్. నారాయణ సన్సు,
H O కాకినాడ
బ్రాంచీలు విజయవాడ, విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ఈ రైల్వే బ్రాడ్ గేజి సిస్టంమీదను

మోటార్ గేజి సిస్టంమీదను (గుంతకల్లు నుండి బెజవాడ, కొత్తపేటనుండి గూడూరు. పాకాలనుండి ధర్మవరం) వున్న ఏరియాలలో, కొయ్యముక్కలు (టేకుచి, అడవిని) రేటు కంట్రాక్టుకు సప్లయి చేయుటకు, సీలుకవేసిన టెండర్లు మద్రాసులోని ఎం అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ యింజనీరు గారిచే 5-8-1949 శుక్రవారము పగలు 12 గం॥ ల వరకు తీసికొనబడును.

పెట్టు 1-కి అయిదు రూపాయిలవంతున చెల్లించి దరఖాస్తు చేసినచో టెండరు పారములు యితర డాక్యుమెంట్లు జారీ చేయబడును.

రు. 1000/-ల ధరావతు స్వాధీనముందుగా చెల్లించవలెను

మూలవ్యాధి శాశ్వతంగాకుదుర్చబడును అవరేషాలేదు ఎంతకాలమైన, ఏస్థితిలోనున్నా మూలికల బొషధము ఆర్డరుపై తప్పక కుదురును బరీదు రు 3-8-0 లు.
Kalna Chemical Kalna, West Bengal

త్రివేణి భూతి

మూర్ఛ ఉన్మాదములకు నిర్దోషధము దీనిని వాసన చూస్తే తుమ్ములో పురుగులు బైటపడి, వ్యాధి నిమ్మళించును బాబుబు ఇంగ్లీషులో గాని, హిందీలోగాని వ్రాయవలెను

SRI MAHATMA AVADHUT BABA
DANDAK BAN P O CHITRAKOT (U P

Awco UTC
Quality TOOLS
Long lasting "AWCO" tools of every description always available at reasonable rates.



EXCELSIOR WATCH CO. LTD
(MATERIAL & TOOLS DEPT)
39 DR. D. BOI, ABDUL REHMAN ST BOMBAY.

'మద్యనిషేధ విజయానికి ప్రజాసహకార మవసరం'

ఉరవకొండలో మంత్రి సంజీవరెడ్డిగారి ప్రసంగం

ఉరవకొండ, జూలై 10 మద్యనిషేధ మంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఈ నెల 5-న ఇక్కడికి వచ్చారు. పురప్రముఖులు, మంత్రిగారికి పుష్పమాలలు వేసి స్వాగతమిచ్చారు. మంత్రిగారు ఉదయం 9 గం. కు పంచాయతీబోర్డు పార్కులో 'గాంధీ విగ్రహ' ప్రతిష్ఠ గావించిరి తరువాత పంచాయతీ బోర్డువారి స్వాగతపత్రమును స్వీకరించిరి. స్వాగతపత్రములో ఈ గ్రామానికి నీటికొళాయిల స్కీమును, విద్యుచ్ఛక్తి సరఫరా మంజూరు చేయించి వ్యవసాయ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడగలందులకు ప్రార్థించవలయునిది మంత్రిగారు సమాధానమిస్తూ ఈ కోర్కెలు నెరవేరుటకు కొంత కాలయాపనమగును

కాని, నెరవేరుటకట్టి అనుమానమేలేదని తెల్పిరి మద్యనిషేధము విషయంలో ప్రజాసహకార మత్యవసరమనిరి

తరువాత మంత్రిగారు గాంధీ హరిజన హాస్టల్ భవనమునకు శంఖుస్థాపనము గావించి, ముహమ్మదీయ పాఠశాలలో అబ్దుల్ కలాంఆజాద్ గారి వాయాపటము నావిష్కరించిరి ఆ సందర్భమున జి వంకటరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన సభలో ఆజాద్ గారు హిందూముస్లిమ్ సామరస్యమునకై చేసిన కృషిని గురించి, వారి అఖండ విజ్ఞానపటిమను గురించి వివరించి, వారినే, ఆదర్శంగా యుండుకొని, మెలగవలసిందిగా ముస్లిములకు హితోపదేశ మొనర్చిరి. జనాబ్ మీరాక్ సాహెబ్, షేక్ హుసేన్ పీరాసాహెబ్ గార్ల వందనాలతో సభ ముగిసింది. అటుపైని సంజీవరెడ్డిగారు ఉరవకొండ చేనేత సహకార సంఘమును సందర్శించిరి సంఘాధ్యక్షుడు పి. వర్క్స్ కాలనీని గురించి, యితర ముఖ్యావసరముల గురించి ఒక మెమోరాండమును సమర్పించారు. మంత్రిగారు, సమాధానమిస్తూ వీలయిన సహాయము చేసెదమనిరి తర్వాత ఉరవకొండ కోఆపరేటివ్ స్టోర్సును దర్శించిరి.

ఆది ఆంధ్రమహాసభ

సాయంకాలము మంత్రి సంజీవరెడ్డి గారు గుత్తితాలూకా ఆది ఆంధ్రమహాసభలో పాల్గొనిరి. ఈ సభకు శ్రీ ఎ. రాయప్పగారు అధ్యక్షత వహించిరి. వెంకటరెడ్డిగారు ధ్వజారోహణ మొనర్చి సభను ప్రారంభించిరి. ఆహ్వాన సంఘ కార్యదర్శి మంత్రిగారిని పుష్పమాలాలంకృతులు గావించిరి. మహాసభను గురించి, కార్యదర్శియు, వినతిపత్రము, అధ్యక్షుడు బాకన్నగారును సమర్పించిరి. హరిజనులనభవించు కష్టములు, గురించి, నారాయణప్ప, బి. అంజనప్ప టి. చన్నప్ప, ఎన్. నాగప్ప ప్రభృతులు ఉపన్యసించిరి మంత్రిగారు ఉపన్యసించుచూ హరిజనాభ్యుదయమునకు ప్రభుత్వం చేయుకృషిని వివరించిరి రాయప్పగారు, సభను ఏర్పరచిన ఆహ్వాన సంఘమువారి నభినందించుచూ, హరిజనులు ఐకమత్యముగల్గి గాంధి పద్ధతుల నాచరణలో యుండుకొని సమానత్వము పొందవలెనని తెల్పిరి. పిమ్మట మంత్రి ప్రభృతులు రాగలపాడు, కరూర్, కొనకొండ్ల గ్రామాలమీదుగా గుంటకల్లు వెళ్ళిరి.

రేపల్లె తాలూకా రాజకీయబాధితుల సభ

రేపల్లె, జూలై 12 రేపల్లె తాలూకా రాజకీయ బాధితుల ధూముల దరఖాస్తులు 20 మంజూరు చేయబడినవనీ, మిగతా వాటినిగూర్చి అవసరమైన విషయాలను చర్చించుటకు 28 వ తేదీన రేపల్లె తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం జరుపబడునని, దరఖాస్తుదారులంతా రావలెననీ సమావేశకర్త వల్లూరుపాడి కామేశ్వరరావుగారు ప్రకటిస్తున్నారు.

మద్యనిషేధపు అరెస్టులు

నిడుబ్రోలు, జూలై 17 పాలపర్తి అద్దంకి, కోటయ్య, దేవరకొండ వెంకటసుబ్బమ్మ (స్త్రీ) అనువారలు త్రాగియుండగా గతరాత్రి, మద్యనిషేధశాసనం క్రింద పోలీసులు, అరెస్టుచేశారు.

నెల్లూరు జిల్లాబోర్డుకు జిల్లాహిందూ మహాసభ అభ్యర్థులు

నెల్లూరు, జూలై 12

నెల్లూరుజిల్లా హిందూమహాసభ వారు నెల్లూరుజిల్లాబోర్డు, రాబోవు ఎన్నికలకు అభ్యర్థులను నిలుపుచున్నారు గనుక అర్హులు తమ పేర్లను పైదేవి గారికి గు 10 లకు సుంతోటి తే 26-7 49 ది లోగా పంపవలసినదిగా ఉపాధ్యక్షులు కె ఓబుల్ మాధవరావుగారు కోరుతున్నారు.

రైల్వే సరఫరా యిబ్బందులు

ఆరు మాసములలో తీరగలవు

రైల్వే మంత్రి సంతానంగారి ప్రసంగం

బొంబాయి, జూలై 13 "రైల్వే సరఫరాలలో పైనందిరం చాలా అభివృద్ధి కలుగుతోంది అనుకొని అవాంతరపేదీ కలుగకపోతే, కొలదిమాసములలోపల మవసరాలు యంత్రం చక్కబడి యథాస్థితికి రాగలుగుతుంది' అని రైల్వేశాఖా మంత్రి సంతానంగారు నేడ ఛర్చట జరిగిన ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగించారు

"అవసరంగా జరపవలసిన సామానులన్నీ ఎ. బి. సి. రైల్వేమీద వంటనే తీసుకొనిపోబడుతున్నాయ్ తక్కినసామానులు పంపటంలోకూడా ఎక్కువ ఆలస్యం జరగటంలేదు ఇక బి. బి, సి. ఐ శాఖలోమాత్రం గుజరాతు క్షామ నివారణకు సరుకులు తీరవేయవలసిన వత్తిడి తగలటంచేత ఇంకా కొంత జాగు జరుగుతున్నది కాని అక్కడకూడా పరిస్థితి క్రమేపీ చక్కబడుతూనే వుంది ఇకయం యస్ యం, తూర్పు పంజాబ్ శాఖలలో సరఫరాలు యథాస్థితికివచ్చి సక్రమంగా సాగిపోతూనే వున్నాయ్.

ప్రయాణీకుల ఒండ్లలోమాత్రం ఇంకా వత్తిడి తగ్గనిమాట వాస్తవమే. సరాసరి ప్రయాణంచేసేబట్టి కొన్ని అదనంగా వేసినా ఇంకా వత్తిడిగానే వుంది. ప్రయాణీకుల పెట్టెలు తక్కువగా వుండటమే ఇందుకు కారణం

"బి. బి, సి ఐ శాఖ గుజరాత్ క్షామ నివారణలో ప్రశంసా పాత్రంగా పనిచేసి, సౌరాష్ట్ర, బొంబాయి, కచ్ ప్రభుత్వాల అభినందనాలను పొందగలిగింది 470 అదనపుబస్లు నడిపి, 290,158 వాగనులు ఆహార ధాన్యాలను రొడ్లగ్రాసాన్ని సరఫరాచేసి క్షామపరిస్థితిలో పోరాడటం జరిగింది" బొంబాయిరేవు వత్తిడిని గురించి ఇలా అన్నారు 'రేవులోనుంచి సామానులు తేరవెయ్యటానికి అవసరమైన వాగనులు పంపుతూనే వున్నాం. వర్తకులే వీటిని వెంటవెంటనే తీసుకుపోవటంలేదు. వారు సరుకులుదాచుకునేకొట్టులు కొరతిగా వుండటంచేతనూ, రేవులోనే వుంచేస్తే యెక్కువ ధర పలుకుతుందనే ఉద్దేశంతోనూ ఇలా జాగు చేస్తున్నారు

"కార్మికులసల్లకూడా కొన్ని ఇబ్బందులు కలుగుతున్నయ్. కొన్ని వర్గాల కార్మికులు చాలా మందకొడిగా పని చేస్తున్నారు. ప్రభుత్వానికి కార్మిక నాయకులూ మిశ్య సంప్రదింపులు సాగుతున్న కారణంగా, పరిస్థితి త్వరలో చక్కబడవచ్చును

మహాత్మా గాంధీ బేసిక్ ట్రెయినింగ్ స్కూలు ప్రారంభం

వంటితాడి, జూలై 11 శ్రీ గాంధీ గ్రామ సౌభాగ్య ఆశ్రమములో మహాత్మా గాంధీ బేసిక్ ట్రెయినింగు స్కూలునకు ఈ నెల 20 మధ్యాహ్నం గం 3-30 లకు విద్యాశాఖామంత్రి గౌరవనీయులు శ్రీ కె మాధవమీనన్ గారు ప్రారంభోత్సవము జరిపెదరు. మద్యనిషేధపు మంత్రి గౌరవనీయులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించెదరు.

భద్రాచలం ఏజన్సీలో క్రొత్త బ్రాంచి పోస్టాఫీసు

భద్రాచలం, జులై 12. నూతనముగా భద్రాచలం ఏజన్సీ ప్రజలకు తపాలా సౌకర్యములు చూపించుట భద్రాచలం తాలూకా కూనవరంపేట, వరరామచంద్రపురం గ్రామంలో క్రొత్త బ్రాంచి పోస్టాఫీసు 9 వ తేదీన తెరుచుచూ ప్రారంభమయ్యెను. శ్రీ ఒంగారు వెంకటనరసింహారావుగారు ప్రథమ బ్రాంచి పోస్టు మాస్టరుగా పనిచేయుచున్నారు (స్వ వి)

తెలంగాణా గ్రంథాలయ, వయోజన విద్యా సమావేశం

ఖమ్మంపెట్టు, జులై 11 విద్యా, విజ్ఞాన విషయాలలో వెనుకబడివున్న తెలంగాణా ప్రజలకు విద్యావంతులకు, చేయుటకు, అక్కడ గ్రంథాలయ, వయోజన విద్యా ఉద్యమాలను ప్రారంభించి ఏ పద్ధతులో నడపాలో ఆలోచించేనిమిత్తం, హైదరాబాదు బాలసరస్వతీ గ్రంథాలయంలో జులై 29 వ తేదీ కలల ప్రజా సేవకులందరినీ సమావేశం చేయుటకు ఏర్పాటైనదని ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ సహాయ కార్యదర్శి శ్రీ కోటాటి నారాయణగారు ప్రకటిస్తున్నారు.

సభలుసమావేశాలు

కృష్ణాజిల్లా గ్రంథాలయ సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం [illegible] విద్యాజ్ఞాన సమాజమందు జులై 24 పగలు ఒంటిగంటకు జరుగును.

తూ. గో. జిల్లా యువ జన, విద్యార్థి ట్రేడ్ యూనియన్‌ల సభ

రాజమండ్రి, జూలై 11 తూర్పు గోదావరిజిల్లా యువజన కాంగ్రెస్, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, జనరల్ కౌన్సిల్ సభ్యుల సమావేశం నిన్న ధర్మేశ్వరంలో శ్రీ సుబ్బారి సోమసుందరంగారి అధ్యక్షులిసు జరిగెను శ్రీ గుమ్మలపల్లి సత్యనారాయణ (ఆంధ్ర రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు) రాయపూడి రామకృష్ణారావు, కె కామేశ్వరరావుగార్లు మాట్లాడుచూ కాంగ్రెస్‌లో ప్రవేశించి అవినీతిని లోలగించుటకు యువకులు నడుముకట్టవలెననిరి

కాంగ్రెసేతర రాజకీయ పార్టీల కార్యక్రమములరించి అధ్యక్షులు సోమసుందరంగారు ప్రసంగించుచూ ఎటులైన కాంగ్రెస్‌ను పడగొట్టవలెనని యితర పార్టీలు తాపత్రయ పడుచున్నవి గాన కాంగ్రెస్ వారులు వెంటనే శాంతియుతమైన సక్రమ పద్ధతులతో ప్రజా ఉద్యమములు తీవ్రతరం చేయుచూ కాంగ్రెస్ పతాకచ్ఛాయలలో సైతం కూలీరాజ్య స్థాపనకు కృషిసల్పవలెననిరి

రాజమండ్రి, పెద్దాపురం మొదలగు తాలూకాలలో తిరిగి రేషనింగు అమలు చేస్తున్నందుకు అసమ్మతి తెలుపుతూ ఒక తీర్మానం, ధాన్యసేకరణ, పంపకం అధికారాలు రెండూ వర్తకులకు, మిల్లుదారులకు ఇవ్వకుండా పి. సి. సి. సంఘాలకే ఇవ్వవలసిందని కోరుతూ ఒక తీర్మానం, రాజకీయ ఖైదీలకు భూములను ఇచ్చే కార్యక్రమం నేరుగా కలెక్టర్ల ద్వారానే జరిపించవలసిందని మరొక తీర్మానం, రాజమండ్రి ప్రభుత్వకళాశాలలో ఎక్కువ మార్కులువచ్చిన ప్రతిభావంతులకు సీట్లు ఇవ్వకుండా తక్కువ మార్కులు వచ్చిన బంధువులు, స్నేహితులు అయిన విద్యార్థులకు సీట్లు ఇచ్చుట మొదలగు అవినీతి కార్యములు జరుగుచున్నందున వాటిని నిర్మూలించవలెనని మరొక తీర్మానం సభలో చేయబడినవి.

ఆంధ్రులకూ ఓఢ్రులకూ సఖ్యత ఏర్పరచు యత్నం

విశ్వనాథదాస్ కృషిపై ఉభయవర్గ ప్రముఖుల సమావేశం

బరంపురం, జూలై 12 ఈ మధ్య ఉత్కళ రాష్ట్రీయ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ విశ్వనాథదాసుగారు తమ యింట, ఆంధ్ర, ఓఢ్ర ప్రతినిధులను సమావేశపరచి, ఆంధ్రులకు ఓఢ్రులకు మధ్య సఖ్యతను పెంపొందించుటకు చర్చలు, జరిపిరి దాని ఫలితంగా, ఓఢ్ర, ఆంధ్ర ప్రముఖులు కొందరు యీ క్రింది విధముగా ఒక విజ్ఞప్తిని చేయుటకు నిశ్చయించబడింది

"ఈ విజ్ఞప్తిలో సంతకాలు పెట్టిన మేము, 23 జూన్ దినమున ఏరూపంలో నైనా జరిగిన దౌర్జన్యాన్ని ఖండిస్తున్నాము.

"భాషాప్రయుక్త రాష్ట్ర విభజనను గూర్చి సంపూర్ణంగాను స్వేచ్ఛగాను తమ అభిప్రాయాలను వెలడిచేయుటకు ఒరిస్సాలోగాని, మద్రాసులోగాని ఉన్న ప్రజల నిర్వివాదహక్కు. అలాగే వారి మైనారిటీ హక్కులగూర్చికూడా హక్కున్నది. కాని ఈ అభిప్రాయ ప్రకటన శాంతియుతంగా ఉండాలి, ఇతరుల మనసు నొప్పించే వినాశాలు, ప్లేకార్డులు లేకుండా జరుపుకోవాలి

23 వ జూన్ సంఘటనలను మరచిపోవలసిందని, అందరూ సఖ్యంగా స్నేహంగా, యిదివరకెప్పుడూ ఉండేలాగునే, ఉండవలసిందని మాకోరిక, బరంపురం పౌరులకు మావిజ్ఞప్తి."

బాలభటులకు నెహ్రూ సందేశం

న్యూఢిల్లీ, జులై 13 ఇండియా బాయ్‌స్కౌట్స్ అసోసియేషనుకు చెందిన 20 మంది బాలభటులు ఆస్ట్రేలియాలో జరగనున్న ప్రపంచ బాలభట సమావేశానికి హాజరగుటకై రేపు ఇండియానుండి బయలుదేరుచున్నారు. ఈసందర్భంలో పండిట్ నెహ్రూ బాలభటులకు ఈ క్రింది సందేశం పంపెను —

"ఇత దేశాలలోని నోటిమీదు పిల్లలతో స్నేహిత్య సంబంధములు ఏర్పరచుటానికి మన యువ కులకిది మహాతి గమైన అవకాశం [illegible] తీయ సౌహార్ద [illegible] యులను [illegible] యడానికి ఈ సంబంధములు [illegible] కలుగుచుండగలవు ప్రపంచ సమావేశం [illegible] కాలేదని గవర్నరు జనరలూ నేను ఆశిస్తున్నాము."

ఈరోజు నుంచి

విజయవాడ — శ్రీ లక్ష్మి
విజయనగరం — మిరర్వ
విశాఖపట్నం — మిరర్వ
కాకినాడ — మిరర్వ
రాజమండ్రి — మిరర్వ
ఏలూరు — గోపాలకృష్ణ
తెనాలి — రత్న
గుంటూరు — శ్రీరాధాకృష్ణ
భీమవరం — స్వామీకి
అనంతపురం — రఘువీర్

జెమినివారి
చంద్రలేఖ
హిందీ
హిందూదేశములోని అత్యద్భుత చిత్రమని కొనియాడబడినది.....

ఆమె యొక్క ఆహారము
ఆమెకు సమపోషణ నిచ్చుటలేదు

ONE SPECTACLES FREE WITH EACH WATCH

HIGH CLASS SWISS WATCHES, EACH GUARANTED 3 YEARS

Bright Chrome case	16/14	Also Rect or Curved		Gold Cap Pen (as Parker	
do Superior	18/8	5J Chrome case	38/-	51 Model)	18/8
do Golden case	20/8	do Rolled Gold	48/-	Swan No 1	13/8
do Centre second	22/8	15J Chrome Case	65/-	Rajapen	8/8
15J Chrome case	35/-	do Rolled Gold	78/-	do Gold Nib	8/8

MODEL PEN SUPPLIERS. P.BOX No.6772, CALCUTTA 7.

ఆనందసుధ
కందర్పప్రాప్తికి వీర్యవృద్ధికి
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
అండ్ సన్సు, రాజమండ్రి.

గనోక్వెల్
అన్ని సెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty St., G. T Madras.